/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
11-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 283
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, శనివారం, తిథి. త్రయోదశి మ.01.58 వరకు, నక్షత్రం: చిత్తా, ఉ:12.08 వరకు, వర్జ్యం: ఉ.07.38-09.18 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.52-08.37 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.35 వరకు



## ఎయిర్ ట్యాక్సీలు వచ్చేస్తున్నాయ్!

**న్యూఢిల్లీ, నవంబర్ 10 :** ఇరుకు రోడ్లపై ముందుకు కదలని ట్రాఫిక్‌తో విసిగిపోయారా? కిక్కిరిసిన రైళ్లలో ప్రయాణమంటేనే బెంబేలెత్తిపోతున్నారా? అయితే మీకో శుభవార్త. రానున్న రోజుల్లో మీకోసం ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలు వచ్చేస్తున్నాయి. మరో మూడేళ్లలో ఎయిర్ ట్యాక్సీ సేవలను ప్రారంభిస్తామని ఇంటర్ గ్లోబ్ సంస్థ చెబుతోంది. నలుగురు ..మిగతా 2లో



# కాంగ్రెస్‌దే అధికారం

**మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బిజెపి ఖేల్ ఖతం**

అవినీతి సొమ్ముతో కేసీఆర్ రాజ్యం ఏలుతున్నారు

కేసీఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం

జనగామకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం

తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం

కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి

కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ప్రకటన

అధికారంలోకి రాగానే తెలంగాణలో కులగణన

ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్ల ఖర్చు

**కర్నాటక సీఎంతో కలిసి రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు**



వివరాలు.. 2లో

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు

గౌడన్నలకు వైన్‌షాపుల్లో 25శాతం కేటాయింపు

ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులం ఏర్పాటు

కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సీఎం సిద్దరామయ్య



## నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోడీ

ప్రధాని రాక నేపథ్యంలో పోలీసుల భారీ బందోబస్తు

**హైదరాబాద్, నవంబర్ 10 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. బీజేపీ కూడా తమ అగ్రనేతలను ఆహ్వానిస్తూ ప్రచార హోరును పెంచింది. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేడు మరోసారి రాష్ట్రానికి రానున్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ విశ్వరూప బహిరంగ సభ బహిరంగ సభలో ఆయన ..మిగతా 2లో



## 16 నుంచి కాంగ్రెస్ ప్రచార హోరు

ఉధృతంగా రాహుల్, ప్రియాంక ప్రచారం.. షెడ్యూల్ రూపొందిస్తున్న టీపీసీసీ

వారానికిపైగా రాష్ట్రంలోనే ఉండేలా ప్రణాళిక.. జిల్లాల్లో పర్యటనలు

రోడ్షోలు, కార్నర్ మీటింగ్లతో ప్రజల్లోకి..

సిద్ధూ, గెహ్లోత్, సుక్కు, బఘేల్ కూడా..

చివరి వారం రోజులు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలూ రంగంలోకి..

చివరిగా సోనియా గాంధీ సభతో ప్రచార పర్వాన్ని ముగించాలనే యోచన

**హైదరాబాద్, నవంబర్ 10 (మనం న్యూస్):** నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియగానే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకా గాంధీలతోపాటు కీలక నేతలను రంగంలోకి దింపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వారు వారం రోజుల పాటు ఇక్కడే మకాం వేసి, జిల్లాల్లో విస్తృతంగా పర్యటించేలా షెడ్యూల్ రూపొందిస్తోంది. ఈ నెల 15న నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచార గడువు ముగియనున్న నేపథ్యంలో 16వ తేదీ నుంచి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ..మిగతా 2లో



## ఇండియా-అమెరికా 2 ప్లస్ 2 భేటీ

**న్యూఢిల్లీ, నవంబర్ 10 :** అమెరికా ఇండియాల మధ్య కీలకమైన 2 ప్లస్ 2 డైలాగ్ జరిగింది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాల విస్తృతి కేంద్రీకృతంగా సాగిన ఈ చర్చలలో ఇతర విషయాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. ప్రత్యేకించి పశ్చిమాసియా పరిస్థితి, ఉక్రెయిన్ రష్యా ఘర్షణ, ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా సైనిక పాటవ పరిస్థితి వంటి విషయాలను ఇరు దేశాలు విశ్లేషించాయి. ఇండియా యుఎస్ 2 ప్లస్ 2 మంత్రుల స్థాయి సదస్సులో ఇరు దేశాల రక్షణ మంత్రులు, ..మిగతా 2లో

## 78 స్థానాలతో కాంగ్రెస్‌దే విజయం




నెల రోజుల్లో రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మధిర సమగ్ర అభివృద్ధి నా ధ్యేయం

జోరుగా భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం

**మధిర, నవంబర్ 10 (మనం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ సునామీగా వస్తున్నదని, 78 అసెంబ్లీ స్థానాలతో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తదనీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. నెల రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆ ప్రభుత్వ ఏర్పాటులో మధిర దశా దిశ నిర్దేశించేదిగా ఉండటానికి తనను నాలుగోసారి ఎమ్మెల్యేగా దీవించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధిర పట్టణంలోని నందిగామ, కళామందిర్ రోడ్, మెయిన్ రోడ్డు, రాయపట్నం సెంటర్‌లోని షాప్ టు షాప్ ప్రచారం నిర్వహించారు. ప్రతి దుకాణం యజమాని, కస్టమర్లు మరియు బాటసారులను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్‌లో రోడ్డు పక్కన ఉన్న స్ట్రీట్ వెండర్స్ వద్దకు ..మిగతా 2లో

## హుజురాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం



ఉప ఎన్నికల్లో గెలిచిన ఈటల ఏం ఒరగబెట్టారు..

కాంగ్రెస్‌లో టికెట్లకే గ్యారెంటీ లేదు.. వారి సంక్షేమాలకు గ్యారెంటీ ఎక్కడిది..?

ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్ రావు

**జమ్మికుంట, నవంబర్ 10 (మనం న్యూస్) :** పోరాటాల గడ్డగా పేరొందిన హుజురాబాద్‌లో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టించనుందని, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కౌశిక్ రెడ్డి విజయం సాధించనున్నారని మంత్రి హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గాంధీ చౌరస్తాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండే విధంగా పాటుపడ్డారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడవసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. ఉప ఎన్నికల్లో గెలిచిన ఈటల రాజేందర్ నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టారని, ఒక్క రూపాయి అభివృద్ధి పని ఐనా చేశారా..? ..మిగతా 2లో



**ముగిసిన ఐటీ సోదాలు..**

మూడు బ్యాగులు, ఒక బ్రీఫ్‌కేస్ స్వాధీనం

**ఐటీ అధికారులు తమ పరిధి దాటి ప్రవర్తిస్తున్నారు..**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..** 2



## గవర్నర్లూ నిప్పుతో చెలగాటాలొద్దు..

**న్యూఢిల్లీ, నవంబర్ 10 :** గవర్నర్లుగా ఉన్న మీరు నిప్పుతో చెలగాట మాడుకుంటున్నారు. బిల్లుల ఆమోదంలో జాప్యం ఎందుకు? పంజాబ్, తమిళనాడులలో జరుగుతున్న ఈ తంతు మాకు బాగా అన్పించడం లేదు అని శుక్రవారం సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పంజాబ్, తమిళనాడు గవర్నర్ల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టింది. ప్రజలతో ఎన్నుకోబడ్డ ప్రజా ప్రభుత్వాలతో కూడిన అసెంబ్లీల పట్ల వ్యవహరించే తీరు ఇదేనా? ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు కీలక ..మిగతా 2లో



## పదేండ్లు అవుతున్నా.. ఓటును మార్చుకోలేదు

ఎమ్మెల్యే సతీశ్‌పై కాంగ్రెస్ చార్జీషీట్

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే

మాజీ ఎంపీతో నేను చర్చకు సిద్ధం

భూనిర్వాసితులపై లాఠీచార్జీ చేపించిన ఎమ్మెల్యే మనకొద్దు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్

**హుస్నాబాద్, నవంబర్ 10 (మనం న్యూస్):** స్థానిక ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పదేండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న తన ఓటు హక్కును హుస్నాబాద్‌కు ఎందుకు మార్చుకోలేదని ఆయన ప్రశ్నించారు. పట్టణ ..మిగతా 2లో

## దేశానికున్న ఆస్తి యువత

భారత్ జోడో యాత్రతో యువతకు రాహుల్ గాంధీ స్ఫూర్తి

ఖమ్మంలో అరాచక శక్తుల సంగతి తేల్చాలి

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, నవంబర్ 10 (మనం బ్యూరో):** దేశానికున్న అస్తి, ప్రపంచంలో మన దేశం అగ్రగామిగా ఉందంటే కారణం యువతేనని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం పట్టణంలోని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ యువం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడారు. తొలుత ఖమ్మ ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్ నుండి మయూరిసెంటర్, వైరా రోడ్ మీదుగా నెహ్రూ నగర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ పట్టణ ప్రజల నుండి భారీ స్పందన లభించింది. అనంతరం ..మిగతా 2లో

## కేసీఆర్.. ఈడీ, సీబీఐ విచారణకు సిద్ధమా..?

కామారెడ్డి భూముల కోసమే కేసీఆర్ వచ్చారు..

కుట్రతో వచ్చిన కేసీఆర్‌ను సాగనంపాలి

బిసి డిక్లరేషన్ సభలో రేవంత్‌రెడ్డి



**కామారెడ్డి, నవంబర్ 10 (మనం న్యూస్):** ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల కొనుగోళ్లపై ఇడి, సిబిఐ విచారణకు సిద్ధమా..? అని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. విచారణకు సంసిద్ధంగా లేకపోతే కామారెడ్డిలో ముక్కు నేలకు రాయాలన్నారు. శుక్రవారం కామారెడ్డి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సిఎం సిద్ధరామయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి బంగారు తునక అని పేర్కొంటున్న కెసిఆర్, ఇక్కడి భూములను కాజేసేందుకే పోటీ చేస్తున్నారని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్ పేరుతో ఇక్కడికి వస్తే రైతులు ఎదురుతిరిగారని, ..మిగతా 2లో

**మంచిమాట**

అనురాగం పంచి మనిషిని, అభిమానం చూపి మనసుని గెలవగలం.
కానీ వాదించి మనిషిని, వేధించి మనసుని ఎప్పటికీ గెలవలేం.

**శుభోదయం**

## 16 నుంచి కాంగ్రెస్ ప్రచార హోరు

(మొదటిపేజీ తరువాయి)

సీఎంలనూ ప్రచార బరిలోకి దింపాలని భావిస్తోంది. అయితే భారీ సభలు కాకుండా రోడ్షోలు, కార్నర్ మీటింగ్ల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది.

**అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించేలా..**

ఈ నెల 16 తర్వాత రాహుల్, ప్రియాంకా గాందీలతో రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా షెడ్యూల్ తయారవుతోంది. పెద్ద సభలను ఏర్పాటుచేసి ప్రజలను అక్కడికి తీసుకురావడం కంటే ప్రజల వద్దకే వెళ్లేలా కార్యక్రమాలు నిర్వహించేందుకు టీపీసీసీ సిద్ధమైంది. అన్ని కొత్త జిల్లాల్లో ఇద్దరు అగ్రనేతలతో రోడ్షోలు చేయించాలని, అక్కడే కార్నర్ మీటింగ్ల ద్వారా కాంగ్రెస్ ఎన్నికల గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు సిద్ధరామయ్య, అశోక్గెహ్లాత్, సుఖ్విందర్సింగ్ సుక్కు, భూపేశ్ బఘేల్లను కూడా ఎన్నికల ప్రచారానికి తీసుకురానుంది. హిమాచల్ప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్తాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అమలు చేసిన పథకాల గురించి వారు వివరించనున్నట్లు టీపీసీసీ వర్గాలు చెప్తున్నాయి. ఇక కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేలా సిద్ధరామయ్య, డీకే శివకుమార్ వంటి నేతలను ప్రచార భాగస్వాములను చేయనుంది. ఈ ప్రచారమంతాపూర్తయ్యాక చివరిగా ఏఐసీసీ అగ్రనేత, యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోగానీ, ఉత్తర తెలంగాణలోని కీలక ప్రాంతంలోగానీ భారీ బహిరంగ సభ నిర్వహించి, పోలింగ్ మూడ్లోకి వెళ్లిపోవాలని కాంగ్రెస్ భావిస్తోంది.

## ఎయిర్ ట్యాక్సీలు వచ్చేస్తున్నాయ్!

(మొదటిపేజీ తరువాయి)

కూర్చుని హాయిగా ప్రయాణించదగిన ఈ ఎయిర్ ట్యాక్సీలను ప్రయాణానికే కాకుండా, కార్గో, లాజిస్టిక్స్, వైద్య సేవలకూ వినియోగిస్తామని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ముందుగా ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ నుంచి హర్యానాలోని గుర్ గ్రామ్‌కి రవాణా సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. ఈ రెండు ప్రాంతాల మద్య రోడ్డు ప్రయాణానికి ప్రస్తుతం 60నుంచి 90 నిమిషాల సమయం పడుతోంది. ఎయిర్ ట్యాక్సీలో ఏడు నిమిషాల్లో వెళ్ళిపోవచ్చు. ఇందుకోసం ఆర్చర్ ఏవియేషన్ కు చెందిన 200 ఎయిర్ ట్యాక్సీలను కొనుగోలు చేయనున్నట్లు ఇంటర్ గ్లోబ్ పేర్కొంది.

## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..

హైదరాబాద్, నవంబర్ 10 (మనం న్యూస్): తెలంగాణ శాసనసభ ఎన్నికలలో నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30 తేదీన జరగనున్న ఎన్నికలకు అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కొన్ని నియోజకవర్గాలలో బహుముఖ పోటీ జరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల తుది జాబితా శుక్రవారం కూడా విడుదల చేయగా, నామినేషన్ల దాఖలుకు శుక్రవారం చివరి రోజు కావటంతో నామినేషన్లు పోటెత్తాయి. ఈ మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఈనెల 15తో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. ఈనెల 30న పోలింగ్ నిర్వహిస్తారు. కాగా గురువారం వరకు 119 నియోజక వర్గాలకు 1,133 మంది అభ్యర్థులు 1169 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ కార్యాలయం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చివరి రోజు నామినేషన్లు దాఖలు కావడంతో 119 నియోజకవర్గాలలో మొత్తం 2500కు పైగా నామినేషన్లు దాఖలు అయినట్టు తెలుస్తోంది. చివరి రోజు ఆర్వో కార్యాలయాల వద్ద కోలాహలం కనిపించింది. అయితే ఇంకా అధికారికంగా మొత్తం ఎన్ని నామినేషన్లు దాఖలు జరిగిందో వెల్లడించలేదు. అత్యధికంగా గజ్వేల్, మేడ్చల్ నియోజకవర్గాలలో నామినేషన్లు దాఖలు అయినట్టు సమాచారం.

## నేడు హైదరాబాద్‌కు ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొననున్నారు. ఇక, నేడు సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రానున్నారు. 5 గంటల నుండి 5.40 వరకు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. అనంతరం 6 గంటలకు బేగంపేట నుంచి తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇక, మాదిగ ఉప కులాల (మాదిగ విశ్వరూప బహిరంగ సభ) బహిరంగ సభలో ఎస్సీ కులాల వర్గీకరణపై మోడీ కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు బీజేపీలోని పలు వర్గాలు తెలిపాయి. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని రాక నేపథ్యంలో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు ప్రధాని పర్యటన నేపథ్యంలో నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అయితే, పరేడ్ గ్రౌండ్స్‌లో నేడు నిర్వహించనున్న మాదిగ-ఉపకులాల విశ్వరూప సభకు దూరంగా ఉండాలని బీజేపీ ఎస్సీ మోర్చా చూస్తుంది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన ఈ సభ జరగనున్నది. ఇక, తమను కీలక నిర్ణయాల్లో ఇన్వాల్వ్ చేయకపోవడంతో బీజేపీ దళిత నేతలు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. అయితే సభకు దూరంగా ఉంటే ఇబ్బందులు ఎదురయ్యే ఛాన్స్ ఉందని పలువురు దళిత నేతలు భావిస్తున్నారు. అలా కాదని సభలో పాల్గొంటే మాల సామాజిక వర్గం నుంచి తీవ్ర ఒత్తిడి వస్తుందని బీజేపీ ఎస్సీ మోర్చా నేతలు చెబుతున్నారు.

## ఇండియా-అమెరికా 2 ప్లస్ 2 భేటీ

(మొదటిపేజీ తరువాయి)

విదేశాంగ మంత్రులు పాలుపంచుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రపంచ స్థాయి భౌగోళిక ఉద్రిక్తతల నడుమ ఈ 2 ప్లస్ 2లో బారతదేశం తరపున రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా తరపున లాయడ్ ఆస్టిన్, ఆంటోనీ బ్లింకెన్లు పాల్గొన్నారు. ఇక ఇరుదేశాల నడుమ రక్షణ ఉత్పత్తుల రంగం, కీలక ఖనిజాలు , హై టెక్నాలజీ విషయాలపై మరింత వ్యూహాత్మక సంప్రదింపులు జరిగినట్లు అధికార వర్గాలు శుక్రవారం తెలిపాయి. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం, రష్యా ఉక్రెయిన్ ఎడతెగని ఘర్షణ అంశాలలో మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించడం ద్వారా ఉద్రిక్తతల సడలింపునకు యత్నించాల్సి ఉందని ఇరుదేశాలు నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడైంది.

# కాంగ్రెస్‌దే అధికారం



కామారెడ్డి, నవంబర్ 10 (మనం న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం.. కేసీఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం.. అవినీతి బిఆర్ఎస్‌ను అంతమొందించండి.. తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి..అవినీతి సొమ్ముతో కేసీఆర్ రాజ్యం ఏలుతున్నారు. మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బీజెపి ఖేల్ ఖతం.. అని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సీఎం సిద్దరామయ్య అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ కీలకమైన వ్యూహాలను అమలు చేస్తోంది. కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నేడు నామినేషన్ వేయగా, ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిర్వహించింది. ఈ సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కర్ణాటక సీఎం సిద్దరామయ్య కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తమ ఆరు గ్యారంటీలను తక్షణం అమలు చేస్తామని సిద్దరామయ్య హామీ ఇచ్చారు. ఇప్పటికే కర్ణాటకలో 5 గ్యారంటీలు అమలవుతున్నాయో లేదో చూడాలని కేసీఆర్‌కు చెప్పారు. కేసీఆర్ కర్ణాటకకు వస్తే దగ్గరుండి చూపిస్తామన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీ స్కీంలను పక్కాగా అమలు చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ కు బీజేపీకి తేడా ఏమీ లేదని, బీఆర్ఎస్.. బీజేపీ బీ టీం అని ఆరోపించారు. తెలంగాణకు మోదీ 100సార్లు వచ్చినా బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ప్రధాని మోదీ 48 సభలు పెట్టారని, రోడ్ షోల్లో విపరీతంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అయినా కూడా ప్రధాని మోదీ ప్రచారం చేసిన ప్రతి చోట కాంగ్రెస్ పార్టీనే గెలిచిందని అన్నారు. ఇన్ని అబద్దాలు చెప్పే ప్రధానిని తాను ఇంతవరకు చూడలేదన్నారు. అబద్ధాలు చెప్పే ప్రధానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. బీసీల వెనుకబాటు తనానికి ప్రధాని మోదీనే కారణమన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక పరిస్థితి బాగా దిగజారిందని సిద్దరామయ్య విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను కామారెడ్డిలో రేవంత్ రెడ్డి చిత్తుగా ఓడిస్తారని సిద్దరామయ్య అన్నారు. కామారెడ్డితో పాటు, గజ్వేల్‌లో కూడా సీఎం కేసీఆర్ ఓడిపోతారని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీని తిరస్కరించి కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని అన్నారు. రేవంత్ రెడ్డి కామారెడ్డితో పాటు కొడంగల్ కూడా రెండు చోట్ల గెలుస్తారని అన్నారు. బీసీల 34 రిజర్వేషన్లు 25 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో కేసీఆర్ అవినీతి డబ్బును ఖర్చు చేస్తున్నారని సిద్దరామయ్య ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని పిలుపు ఇచ్చారు. అవినీతి సొమ్ముతో ఓట్లను కొనేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పనైపోయిందని సిద్దరామయ్య అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి నాలుగైదు సీట్లు వస్తే అవే చాలా ఎక్కువని ఆయన ఎద్దేవా చేశారు. మోడీ వంద సార్లు వచ్చి ప్రచారం చేసినా బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. మోడీ ఎక్కడ ప్రచారం చేశారో అక్కడే కాంగ్రెస్ ఎక్కువ మెజారిటీ వచ్చిందని పేర్కొన్నారు. మోడీని నమ్ముకున్న కర్నాటక బిజెపి నేతలు ఆ తర్వాత తలపట్టుకున్నారన్నారని తెలిపారు. ప్రధాని మోడీ పచ్చి అబద్దాల కోరు.. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం బిసి డిక్లరేషన్ సభ నిర్వహించింది. బిసి డిక్లరేషన్ సభకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కోదండరామ్, సిపిఐ నేత నారాయణ, చాడ వెంకట్ రెడ్డితో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్‌ను ప్రకటించింది. అనంతరం సిద్దరామయ్యా మాట్లాడుతూ. బిసి సబ్ ఎలాన్ అమలు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామన్నారు. ప్రతి మండలానికి ఒక గురుకుల పాఠశాల, బిసిల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్ పై పోటీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరో చోట కూడా పోటీ చేస్తున్నారు. సీఎం కేసీఆర్ కూడా రెండు చోట్లా పోటీ చేస్తున్నారని వెల్లడించారు. రెండు చోట్లా రేవంత్ రెడ్డి, కేసీఆర్ పై భారీ మెజారిటీతో రేవంత్ రెడ్డి గెలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని సిద్ధరామయ్య ఆరోపించారు. కేసీఆర్‌ను ఓడించాలని తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఓటుతో కేసీఆర్‌ను ఇంటికి పంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. తెంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

**కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ప్రకటన**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. బీసీడీలో ఉన్న ముదిరాజులను బీసీఏలోకి మారుస్తామని, నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. శుక్రవారం కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. కర్నాటక సీఎం సిద్దరామయ్య, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీతో, టీజేఎస్ చీఫ్ కోదండరామ్, కమ్యూనిస్టు ముఖ్య నేతలతో పాటు పలువురు నాయకులు హాజరైన ఈ సభలో బీసీలకు కీలక హామీలు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటు వైన్ షాపులో గౌడ్లకు ప్రస్తుతం ఇస్తున్న 15 రిజర్వేషన్ 25 శాతానికి పెంచుతామని పేర్కొంది. జనగామ జిల్లాను సర్వాయి పాపన్న సర్దార్ పాపన్న పేరు పెడుతామని, ఐదేళ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్ల ఖర్చు చేస్తామని, రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తమని హామీ ఇచ్చింది. ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.బీసీ సబ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టనున్నట్టుగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లను ఖర్చు చేయనున్నట్టుగా కాంగ్రెస్ వివరించింది. బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రుణ సౌకర్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హస్తం పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ తెలిపింది.

## కర్ణాటక సీఎంతో కలసి రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలు

కామారెడ్డి ఆర్వో కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. రేవంత్ రెడ్డి వెంట ఆర్వో కార్యాలయానికి కర్నాటక సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ సభను నిర్వహించింది. ఇందులో రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్‌ను కామారెడ్డి ప్రజలు నిర్ణయించ బోతున్నారని, బిఆర్ఎస్‌కు ఇక్కడి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోంది. గజ్వేల్ ప్రజలను కేసీఆర్ పదేళ్లపాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కేసీఆర్ కన్నుపడింది.. అందుకే పోటీ చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

## కేసీఆర్.. ఈడీ, సీబీఐ విచారణకు సిద్ధమా..?

(మొదటిపేజీ తరువాయి)

దీంతో కెటిఆర్ మాస్లర్ ప్లాన్‌ను రద్దు చేసినట్లు ప్రకటించారన్నారు. గంప గోవర్ధన్ తనను ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు పిలిచారని పేర్కొంటున్న కెసిఆర్ వ్యాఖ్యలు అబద్ధమని, కొడుకు, అల్లుని నియోజకవర్గాలను వదిలి తన సీటును గుంజుకున్నాడని గోవర్ధన్ ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. రెండు సార్లు సిఎంగా వ్యవహరించి లక్ష కోట్లు దోచుకున్న కెసిఆర్, మనవన్ని మంత్రి చేయడానికి మూడో సారి సిఎం పదవి కావాలనుకుంటున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి, డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసి, ఆరు గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పదేండ్లు అవుతున్నా.. ఓటును మార్చుకోలేదు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పై కాంగ్రెస్ పార్టీ చార్జ్‌షీట్ విడుదల చేసింది. ఆనంతరం పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ చార్జ్‌షీటు ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. సతీశ్‌కుమార్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో పేదవాళ్లకు ఒక డబుల్ బెడ్‌రూమ్ కట్టివ్వలేదన్నారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా, భూనిర్వాసితులను ఆడ, మగ అని తేడా లేకుండా దురుసుగా ప్రవర్తించి, అర్ధరాత్రి లాఠీచార్జి చేసిన ఘనత ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ది అన్నారు. వ్యవసాయాధారితమైన ఈ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. వ్యవసాయ గిడ్డంగుల సామర్థ్యం పెంచే ప్రయత్నం చేయలేదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారని, ఏ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే వైఫల్యాలపై మాట్లాడితే వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారంటూ ప్రెస్‌మీట్‌లు పెట్టి నాపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యే సమర్థుడు అయితే హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేకపోతున్నారో బదులివ్వాలన్నారు. బిజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని, వేములవాడ, సిరిసిల్లలో ఏం జరుగుతుందో చూస్తే అర్థమవుతుందన్నారు. బిజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని పక్కా ఆధారాలతో త్వరలోనే మీడియా ముందు చూపెడతానని ఆయన పేర్కొన్నారు. సతీశ్ బాబు ఓటు సింగాపురంలో వేసి హుస్నాబాద్ గడ్డపై ఎమ్మెల్యేగా పోటీ చేయడం సబబు కాదన్నారు. పదేండ్లు అవుతున్న తన ఓటు హక్కును ఎందుకు మార్చుకోలేదో ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ఎమ్మెల్యేను కలవాలంటే వరంగల్ పోవాలి నేను ఎమ్మెల్యేగా గెలిస్తే హుస్నాబాద్‌లోనే ప్రజలందరూ కలవవచ్చునని ఆయన తెలిపారు. హుస్నాబాద్ సెంటిమెంట్ అంటూ ప్రజలకు కన్నీళ్లు...డేవలప్‌మెంట్, నీళ్లు మాత్రం సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు అన్నారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కరీంనగర్ డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, జంగపల్లి ఐలయ్య, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మ య్య, కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్య, కాం గ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, నాయకులు కుమార స్వామి, వెన్న రాజు, భీక్య, బూరుగు కిష్టస్వామి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# 78 స్థానాలతో కాంగ్రెస్‌దే విజయం

(మొదటిపేజీ తరువాయి)

వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు ఉదయం మధిర చెరువు కట్టపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మార్నింగ్ వాక్ ప్రచారం చేశారు. మార్నింగ్ వాకర్స్, స్విమ్మర్స్‌తో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వారు భట్టి విక్రమార్కకి పూలమాలవేసి శాలువా కప్పి ఆయన చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజల సంపద ప్రజలకు పంచాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. మధిర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, మధిరలో చెరువులను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు మత్స్య అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. ఫాస్ట్ గ్రోయింగ్ సిటీగా మధిరను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రానున్న ఐదేళ్లు పనిచేస్తానని చెప్పారు. మధిరకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి మాస్టర్ ప్రణాళికను రూపొందించానని, మధిరను సుందరమైన పట్టణంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. పత్తి, మిర్చి, వరి, పసుపు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. మధిర బిడ్డగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల గౌరవాన్ని పెంచానే తప్ప ఎక్కడ తగ్గించలేదన్నారు. మధిర ప్రజల బలం, ఓటర్ల ఆశీర్వాదం వల్లనే సీఎల్పీ లీడర్‌గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణలో పీపుల్స్ ప్రభుత్వం రావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశానని చెప్పారు. ఓటు వేసిన మధిర ప్రజలు తలదించుకునేలా చిల్లర మల్లర రాజకీయాలు ఎన్నడూ తాను చేయలేదన్నారు. మధిర ప్రజలు తల ఎత్తుకొని చూసేలా, నిత్యం పతాక శీర్షికలో ఉండే విధంగా ప్రతిపక్ష నాయకుడిగా చట్ట సభలో ప్రజల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నించి, ప్రభుత్వం మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసినట్లు వివరించారు. ఈ ప్రచారంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గవర్నర్లూ నిప్పుతో చెలగాటాలొద్దు..

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై ఆమోదించిన బిల్లులను గవర్నర్లు కొందరు ఆమోదం తెలియచేయకుండా తొక్కిపెట్టి ఉంచడం వివాదాస్పదం అవుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలకు గవర్నర్లకు మధ్య ప్రచ్ఛన్న పోరు నెలకొంటోంది. ఈ రెండు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీల బిల్లుల ఆమోదంలో జాప్యానికి దిగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఇది మంచి పద్ధతి కాదని తేల్చిచెప్పారు. పరిపాలనా సౌలభ్యంకోసం, విధానపరమైన నిర్ణయాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు బిల్లులను తీసుకువస్తాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీలను గవర్నర్లు కాదంటారా? ఇది తీవ్రస్థాయి ఆందోళనకర విషయం అవుతుందని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. ఆమోదిత బిల్లులకు తూట్లు పొడిచే పద్ధతి వీడితే మంచిదని గవర్నర్లకు సమున్నత ధర్మాసనం హితవు పలికింది. గవర్నర్ల తీరు నిప్పుతో చెలగాటాలను తలపిస్తోంది. ఈ రెండు రాష్ట్రాలలో గవర్నర్ల తీరు తమకు అనుచితంగా అన్పిస్తోందని బెంచ్ పేర్కొంది. ఇంతకు మనం పార్లమెంటరీ ప్రజాస్వామిక ప్రక్రియను కొనసాగించుకోవాలా? వద్దా అని నిలదీశారు. భారతదేశం నిర్దిష్ట పద్ధతులు, విధివిధానాలకు కట్టుబడి సాగుతోంది. వీటిని వారు వారు అని కాకుండా ప్రతి ఒక్కరూ పాటించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. పంజాబ్లో ప్రతిపక్ష ఆప్ ప్రభుత్వం ఉంది. తమిళనాడులో డిఎంకె సారధ్యపు ప్రభుత్వం ఉంది. ఈ రెండు రాష్ట్రాలలో సిఎంలకు గవర్నర్లకు మధ్య వివాదం నెలకొంటోంది. గవర్నర్ బన్వారీలాల్ బిల్లుల ఆమోదంలో జాప్యం చేస్తున్నారని పేర్కొంటూ పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇటువంటి అప్రజాస్వామిక చర్యతో తమ ప్రభుత్వ అధికార యంత్రాంగం స్తంభించిపోతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ప్రభుత్వం తరఫున న్యాయస్థానానికి నివేదించారు. రాష్ట్ర అసెంబ్లీ ఇప్పటికీ ఏడు బిల్లులను ఆమోదించింది. ఇందులో విద్యారంగం, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ విషయాల బిల్లులు కూడా ఉన్నాయి. వీటన్నింటిని గవర్నర్ తొక్కిపెట్టి ఉంచుతూ వచ్చారని వివరించారు. బిల్లులను ఈ ఏడాది జులైలో గవర్నర్ ఆమోదానికి పంపించారని , ఇప్పటికీ వీటికి ఆమోదం దక్కకపోవడంతో రాష్ట్రంలో పాలన కుంటుపడుతోందని న్యాయవాది తెలియచేశారు. సుప్రీంకోర్టు ధర్మాసనం కలుగచేసుకుని వీటి విషయంలో గవర్నర్ తీసుకున్న చర్యల వివరాలను తమకు కేంద్రం తరఫున అందించాల్సి ఉందని అటార్నీ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించారు.

## హుజురాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. కెసిఆర్ అంటే ఒక నమ్మకమని బిజెపి అంటే అమ్మకమని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని రైతులందరూ తంటాలు పడకుండా కాంటాలు పెట్టి వరి ధాన్యాన్ని కొంటున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రజలందరూ ఆలోచించి ఈ మట్టిలో పుట్టి ఈ గడ్డపై పెరిగిన బిడ్డ పాడి కౌశిక్ రెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్లకే గ్యారెంటీ లేదని, సంక్షేమ పథకాలకు గ్యారెంటీ ఎలా ఉంటుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమో ఇరగదీస్తాం అన్న చందంగా ఆరు గ్యారెంటీ పథకాలు అంటూ ఊదరగొడుతున్నారు తప్ప అవి వచ్చేది లేదు చచ్చేది లేద న్నారు. కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తర్వాత కటిక చీకట్లోకి ఆ రాష్ట్రం వెళ్లిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, సహకార సంఘాల వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరు రాజ్ కుమార్.పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, కౌశిక్ రెడ్డి గారాలపట్టి శ్రీనిక రెడ్డి, ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## దేశానికున్న ఆస్తి యువత

(మొదటిపేజీ తరువాయి)

యువం ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ఆత్మీ సమ్మేళనంలో తుమ్మల మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, స్వామి వివేకానంద పుట్టిన దేశం ఇదని, తెలంగాణ భవిష్యత్తు కాదు దేశం భవిష్యత్తు మార్చే శక్తి యువత కు ఉందని అన్నారు. భారత్ జోడో యాత్రతో యువతకు రాహుల్ గాంధీ స్ఫూర్తి గా నిలిచారన్నారు. తెలంగాణ యువతకు గత పదేళ్ల లో అన్యాయం జరిగిందన్నారు. యువత నోట్లో మన్ను కొట్టారని, ఆ మన్ను మీరు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు కొట్టాలని సూచించారు. తెలంగాణ కల సాకారం చేసిన సోనియమ్మ, రాహుల్ గాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. కొండలు పిండి చేసే శక్తి మీకుంది.. బీ.అర్.ఎస్ ఓ లెక్కా.. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఖమ్మంలో వేలాదిగా యువత కథం తొక్కారు. ఖమ్మం లో అరాచక శక్తులు సంగతి మీరు తేల్చాలంటూ యువతనుద్దేశించి ప్రసంగించారు. ఖమ్మం లో అక్రమంగా పోలీస్ కేసులు పెట్టినోళ్ళ సంగతి చూద్దామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం ఖమ్మం లో యువత కథం తొక్కాలని కోరారు. ఈ సమ్మేళనంలో వైద్యులు కూరపాటి ప్రదీప్, ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్, వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నాకు రాజకీయ భిక్షపెట్టింది మీరే

- మరోసారి మనస్ఫూర్తిగా దీవించండి
- మీ ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి ఎదిగా
- జాతీయ స్థాయి అవార్డులను తీసుకొచ్చా
- ఇంకా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నా
- హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్ విజ్ఞప్తి



హుస్నాబాద్, నవంబర్ 10, (మనం న్యూస్): నాకు రాజకీయ భిక్షనిచ్చిందే హుస్నాబాద్. మీ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేనయ్యా. ప్రతి ఒక్కరూ గర్వంగా తలెత్తుకునేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసా. ఇంకా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నా. ఇప్పటికి రెండు సార్లు గెలిపించారు. మూడోసారి జరుగుతున్న ఈ ఎన్నికల్లోనూ మీ బిడ్డగా భారీ మెజార్టీతో దీవించండి అని నియోజకవర్గ ప్రజలకు హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. పట్టణ కేంద్రంలోని 8, 9, 18, 19 వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీకి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసామన్నారు. అంతర్గత రోడ్లు, మురికి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, ఎల్లమ్మ చెరువు మరమ్మతులు, ఇండోర్ స్టేడియం, డిగ్రీ కళాశాల, ఉమెన్స్ హాస్టల్ భవనం, టిటిసి భవనం, డయాలసిస్ సెంటర్, దవాఖాన భవన నిర్మాణం, మాతా శిశు సంరక్షణ కేంద్రం, వ్యవసాయ మార్కెట్, ఐఓసి కార్యాలయం, ఎన్నో భవనాలను మున్సిపాలిటీలో నిర్మించామన్నారు. నాకున్న ధైర్యం, బలం, బలగం... నాయకులు, కార్యకర్తలేనని స్పష్టం చేసారు. తామే అభ్యర్థి అన్న విదంగా రేయింబవళ్లు శ్రమిస్తూ మరోసారి మనస్ఫూర్తిగా దీవించాలని ఆయన కోరారు. నాడు హుస్నాబాద్ ఎట్లుండేదో..నేడు ఎట్లయ్యిందో ప్రజలు ఆలోచించాలని ఆయన సూచించారు. మీ ఆశీర్వాదంతో మీ అండదండలతోనే ఈ స్థాయికి ఎదిగానని ఆయన చెప్పారు. కాంగ్రెస్, బిజేపీ హుస్నాబాద్‌కు ఏం చేశాయో ఆ పార్టీ నాయకులను నిలదీయాలని ప్రజలకు ఆయనపిలుపునిచ్చారు. తాత్కాలిక ప్రయోజనాలకు లొంగిపోతే మళ్ళీ యాభై ఏండ్లు బాధపడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హుస్నాబాద్ ప్రజల పైన మా నాయకత్వం పైన పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఎవరూ ఎన్ని ప్రలోభాలు పెట్టినా..కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నినా హుస్నాబాద్ ప్రజలు అభివృద్ధి కాముకులు, చైతన్యవంతులన్నారు. ఎన్ని మాటలు చెప్పినా...ఎన్ని పిట్ట కథలు చెప్పినా లొంగిపోరన్నారు. కండ్ల ముందు కనిపిస్తున్నా అభివృద్ధి, ఇంటింటికీ చేరుతున్న సంక్షేమం ఈ రెండు తప్పకుండా గెలిపిస్తాయన్న నమ్మకం నాలో ఉందన్నారు. నాకున్న ధైర్యం నాబలం నా గులాబీ దండు..నా అన్నలు, తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలేనని స్పష్టం చేశారు. తామే అభ్యర్థి అన్న విధంగా రేయింబవళ్లు శ్రమిస్తూ తనను రెండు ఎలక్షన్‌లలో గెలిపించారని చెప్పారు. మూడో ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి గెలిపిస్తారన్న నమ్మకం ఉందన్నారు. కరెంట్, నీళ్లు, ఇవ్వని కాంగ్రెస్, సంక్షేమం ఇవ్వని బిజేపీకి ఓటేద్దామా..? తొమ్మిదిన్నరేండ్లు మీలో ఒకడిగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడ్డ బీఆర్ఎస్ అభ్యర్థిగా నాకు ఓటేస్తారా అని ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

### అక్కడ చెల్లని రూపాయి...ఇక్కడ చెల్లుతుదా

ప్రతిపక్ష నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి గురించి కొంతమంది ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. వారి కల్లబొల్లి మాటలు ప్రజలు పట్టించుకోరని ప్రజలకు వాస్తవాలు తెలుసు అన్నారు. గతంలో ఆయన ఎంపీగా ఉన్నపుడు ఈ నియోజకవర్గానికి ఏం చేశారు, కరీంనగర్ లో మూడుసార్లు ప్రజలు తిరస్కరిస్తే ఇక్కడికి వచ్చి హుస్నాబాద్ అభివృద్ధి చెందలేదు నేను అభివృద్ధి చేస్తాను అంటూ మాయమాటలు చెబుతున్నాడంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.



# ప్రజా సమస్యలు పట్టని బీఆర్ఎస్ ప్రభుత్వం

- 'ప్రసాద్' స్కీమ్ కింద కూడవెల్లికి రూ.10 కోట్ల నిధులు
- అక్బర్‌పేటభూంపల్లి మండల ఏర్పాటు
- బిఆర్ఎస్‌కు అవకాశమిస్తే ఏమీ చేయలేదు
- దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు



దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 10, మనం న్యూస్: పోరాడి సాదించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకొని కుటుంబాన్ని పోషించుకుంది తప్ప ప్రజా సమస్యల పట్ల బిఆర్ఎస్ ఏనాడూ స్పందించలేదని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని గొప్పలు చెప్పే బిఆర్ఎస్ పోతారెడ్డిపేటలోని దళితుల భూములకు సంబంధించి 150 ఎకరాల భూమిని ధరణిలో చేర్చకపోవడంతో రైతులు ఆందోళనకు దిగితే పేద ప్రజల గొంతుకగా ఆనాడు రైతాంగ సమస్యల కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే తానే అని అన్నారు. శుక్రవారం రోజున భూంపల్లి, అక్బర్ పేట మండలంలోని పోతారెడ్డిపేట, రామేశ్వరంపల్లి, చిన్ననిజాంపేట, కూడవెల్లి గ్రామాల్లో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష ఎకరాలకు పంట పొలాలకు నీరిచ్చామని ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప పోతారెడ్డిపేట గ్రామంలోని పెద్ద చెరువు మరమ్మత్తు కోసం రూ. 10 కోట్ల నిధులు విడుదల చేయాలని ఎన్నిసార్లు ప్రశ్నించినా ఈ ప్రభుత్వం వినలేదన్నారు. మంత్రి హరీష్‌రావు కోమటిచెరువు సుందరీకరణల కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశాడని, అదే ఈ గ్రామ పెద్ద చెరువు ఫీడర్ ఛానల్ మరమ్మత్తుల కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయిస్తే చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామాల రైతన్నలకు మేలు జరిగేదన్నారు. పదేళ్లు ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి ఏనాడు కూడా ఈ సమస్యపై మంత్రి హరీష్‌రావును అడగలేదన్నారు. కూడవెల్లి రామలింగేశ్వరస్వామి ఆలయానికి కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రసాద్ స్కీమ్ కింద రూ. 10 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. నాడు ఉప ఎన్నికల్లో భూంపల్లి అక్బర్‌పేట మండలం ఏర్పాటు చేయకపోతే మరోమారు ఓట్ల కోసం మీ వద్దకు రానని చెప్పడం జరిగిందని, ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరంనర లోపే అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశానన్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు తామే మండలం చేశామని గొప్పలు చెప్తున్నారని, వారే చేస్తే నిజాంపేట మండలం అయినపుడు ఆరోజే ఈ మండలం ఎందుకు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎప్పుడు అవకాశం వచ్చినా ఇక్కడి పేద ప్రజల కోసం సమస్యల పరిష్కారానికై మీ గొంతుకగా అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. దళితులకు దళితబంధు ద్వారా రూ.10 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వం ఇక్కడి దళితులకు దళితబంధు ఎందుకు ఇవ్వలేదో బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. రెండున్నరేండ్లలోనే ఇక్కడి ప్రాంత అభివృద్ధికి కృషి చేశానని మరోమారు ఐదేండ్లకు అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతానని, ఈఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



### పార్టీలోకి చేరికలు

దుబ్బాక మండలం బల్వంతాపూర్ గ్రామ సర్పంచ్ బాల్‌లక్ష్మి కిష్టయ్య, ఉప సర్పంచ్ జంగిటి వెంకటస్వామితోపాటు ఎనిమిది మంది వార్డు మెంబర్లు దండుగుల యాదగిరి, దున్నపోతుల కనకయ్య, సౌడు విద్యాసాగర్ మహమ్మద్ మౌలానా, సౌడు శంకర్, రెడ్డబోయిన రాజయ్యతోపాటు బూత్ అధ్యక్షులు కమలాకర్, బీసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి గణేష్, బిసి మోర్చ కార్యవర్గ సభ్యులు కొంగరి శంకర్, నరసింహరాజ్, రాజేందర్, యాదగిరి, సంపంగి, మల్లయ్య, యాదగిరి, రాజేష్, శివ, ఎల్లం, అరుణ్, ఎస్. నవీన్, కార్తీక్, పెద్ద కనకయ్య, సౌడు కరుణాకర్, కాంత్‌తోపాటు సుమారు 45 మంది బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు.

# బీసీని సీఎంగా ప్రకటించింది బిజేపినే

- బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నటికి ప్రకటించవు
- ఆ రెండింటికి కుటుంబ పాలనే ముఖ్యం
- బొమ్మ వెంకన్న తనయుడిగా అవకాశమివ్వండి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అమ్ముడుపోతారు
- ఎమ్మెల్యేకు ఈ ప్రాంతంపై ప్రేమ లేదు
- హుస్నాబాద్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



హుస్నాబాద్, నవంబర్ 10, (మనం న్యూస్): బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పార్టీలని..వాటికి కుటుంబ పాలన, అవినీతి తప్ప బీసీల గోస పట్టదని హుస్నాబాద్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. హుస్నాబాద్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి శుక్రవారం హుస్నాబాద్ ఐఓసి కార్యాలయంలో నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి బెన్‌షాలోమ్‌కు అందజేసారు. ఆనంతరం పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ రాజకీయాల్లోనే కాదు ఏ రంగంలోనూ బీసీలకు ఆ పార్టీలు అవకాశం కల్పించవని, బీసీలంటే వాటికి చిన్నచూపని ఆయన మండిపడ్డారు. బీసీని సీఎం చేసేది బిజేపి మాత్రమేనని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్నటికీ బీసీని సీఎం చేయవని వాళ్ల వాళ్ల కుటుంబ సభ్యులకే అవకాశం ఇస్తాయని ఆయన అన్నారు. దేశంలో తొలిసారి ఒక బీసీని ప్రధానమంత్రిగా చూస్తున్నామని, ఇప్పుడు తెలంగాణలోనూ బీసీని సీఎం చేసుకుందామని అందుకే బీజేపీని గెలిపించాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ టికెట్ ఏవరికచ్చినా కలిసి పని చేస్తామని పలు మీటింగ్‌లలో చెప్పినమని చెప్పిన విధంగానే అందరం కలిసి బిజేపి గెలుపుకు పని చేస్తామని ఆయన తెలిపారు. హుస్నాబాద్‌కు గత 20 ఏండ్ల నుండి ఇక్కడి వస్తున్నాను అని ఒకప్పుడు మా తండ్రి బొమ్మ వెంకన్నకు సహాయకుడిగా ఇప్పుడు మీ ముందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చాను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఆనాటి నుండి ఇప్పటి వరకు హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యేకు అప్పటి ముఖ్యమంత్రి ప్రవీణ్‌రెడ్డికి జేబులో దోస్తు అని చెబుతుండే అన్నారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేకు పదేండ్ల నుండి వాళ్ల ఇంటికి వచ్చే ముఖ్యమంత్రి భోజనం చేసి వెళ్తారు అన్నారు. కానీ ఈ ప్రాంతం పై ఎమ్మెల్యేకు వివక్ష ఎందుకు అన్నారు. నాడు ఈ ప్రాంతంను సిద్దిపేటలో కలపొద్దు అన్న కూడా ఎమ్మెల్యే అభివృద్ధి కోసం సిద్దిపేటలో కలుపుతున్నామని అబద్ధపు మాటలు చెప్పారన్నారు. సిద్దిపేటలో కలిసాక సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల లాగా హుస్నాబాద్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. అక్కడి నియోజకవర్గాల అభివృద్ధికి మన హుస్నాబాద్ అభివృద్ధికి నక్కకు నాగలోకంకు ఉన్న తేడా ఉందన్నారు. హుస్నాబాద్ ప్రాంతం పై ఎందుకింత వివక్ష అన్నారు. వన్‌సైడ్ ప్రేమతో అభివృద్ధి సాగుతుందని మనం మన ఎమ్మెల్యేను ప్రేమిస్తున్నాం కానీ ఆయన ఈ ప్రాంత అభివృద్ధిని, ప్రజలను మాత్రం ప్రేమించడంలేదన్నారు. ప్రధానమంత్రి మోడీ దేశాన్ని ఎలా ప్రక్షాళన చేస్తున్నాడో ఎక్కడెక్కడ ఏ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందో అక్కడ డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోందన్నారు. దేశం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇక్కడికి కొత్తగా వచ్చాడు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థి ఒకటేపూట ముందు వచ్చి ఇప్పుడే ఇల్లు తీసుకున్నాడు..ఇప్పుడే వకాలత్ చేస్తుండు..ఇప్పుడే పూజలు చేస్తుండు...అంటే ఇది నమ్మేటట్టు ఉంటదా అన్నారు. నేను 20 ఏండ్ల నుండి, నా తండ్రి 40 ఏండ్ల నుండి అధికారం ఉన్న, లేకున్నా ఈ ప్రాంతాన్ని పట్టుకొని ఉన్నమా లేదా అనేది గుండెమీద చేయి వేసుకొని ప్రశ్నించుకొండి అన్నారు. ఏనాడు కూడా ఈ ప్రాంత ప్రజలను మోసం చేయాలి, మభ్యపెట్టాలను కోలేదన్నారు. కేవలం ఎలక్షన్‌ల కోసం ఒక వారం ముందు వచ్చేసి ఇక్కడ టెంట్ గూడరం వేసుకొని ఉంటే ప్రజలు నమ్ముతారా అన్నారు. ఆ ఊరు కాకపోతే ఈ ఊరు అన్నట్టు ఉంది ఆయన తత్వం అన్నారు. ఆయనకు కరీంనగర్‌లో చోటు లేక మీరు ఎందుకు హుస్నాబాద్ ప్రజలని మభ్యపెట్టేందుకు వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎందరో ఎమ్మెల్యేలుగా చేసారు కానీ ఏ ఒక్కసారి కూడా కులాల మధ్యన చిచ్చుపెట్టిన దాఖలాలు లేవన్నారు. కులాలను ముందు పెట్టి రాజకీయం ఎందుకు చేస్తున్నారంటూ ఈ ప్రాంతాన్ని గుండెకు హత్తుకున్న వ్యక్తిగా సూటిగా అడుగుతున్నానని అన్నారు. పార్టీల సిద్ధాంతం పరంగా పార్టీలకు ఇచ్చిన వాగ్దానాలు పట్ల ముందుకు వెళ్లాలి కానీ కులాలను పట్టుకొని ముందుకు పోవద్దు అన్నారు. ఈ ప్రాంతంలో రాజకీయం ఏ విధంగా విషపూరితం అవుతుందో ప్రజలు గమనించాలన్నారు. అవన్నీ తిప్పికొట్టే బాధ్యత మనందరి మీద ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే వందకు వంద శాతం అమ్ముడుపోతారు అన్నారు. అమ్ముడుపోకుండా మిగిలేది బిజేపీ పార్టీ అభ్యర్థినేనని ఆయన తెలిపారు. హుస్నాబాద్‌లో కాషాయజెండా రెపరెపలాడుతుందన్నారు. ఒక పార్టీ ఒక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందని, మరో పార్టీ మరోక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీనే అని ఆయన స్పష్టం చేసారు. ఆ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే మా ముఖ్యమంత్రి కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందినవారినే చేస్తామని చెప్పాలన్నారు. స్థానికంగా బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో హుస్నాబాద్ గడ్డ పై కాషాయ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ ప్రాంతంలో విద్య కోసం ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలను ఎందుకు తీసుకురాలేదో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే ఈ ప్రాంతంలో మెడికల్ కాలేజ్, ఐటిఐ కళాశాలలను తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి, బీజేపీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఆయా మండలాల అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, లక్ష్మీనారాయణ, ఖమ్మం వెంకటేశం, చిరంజీవి, ఆయా మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## అక్రమాలు భూ దందాలకు చెక్

- దొర అహంకారాన్ని అణిచివేస్తాం
- జీవితం ఉన్నన్ని రోజులు సేవ కోసమే
- బిఎస్పీ అభ్యర్థి గాదగోని చక్రధర్‌గౌడ్



సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధి: సిద్దిపేటలో పెచ్చుమీరిన అక్రమాలు, భూ దందాలకు ఇక చరమగీతం పాడే సమ యం ఎంతో దూరంలో లేదని బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట ని యోజకవర్గ అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్ అన్నారు. బలమైన నా యకుడిగా చెలామణి అవుతున్న వ్యక్తికి చెక్ పెట్టడమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. శుక్రవారంనాడు స్థానిక ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మా ట్లాడుతూ బహుజనుల సంక్షేమమంటూ మాట్లాడే పార్టీలు ఆచరణలో వికటహాసం చూపుతున్నాయని, బహుజనుల కోసం నిలబడేది ఒ క్క బిఎస్పీ మాత్రమే అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండేందుకే పోరాటంలో నిలబడ్డానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులంతా గల్లీగల్లీ ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను వంచిం చిన తీరును వివరించాలన్నారు. 1200 మంది అమరుల చావుకు కా రణమైన హరీష్‌రావును ఓడగొట్టేందుకు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కలిసి ముందుకు సాగనున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో ఉన్న దొంగ ఓట్ల తీరుపై ఇప్పటికే ఫిర్యాదు చేశామని, దొరల కోటను బద్దలు కొట్టడమే లక్ష్యంగా పయనముంటుందన్నారు. జర్నలిస్టులను కా పాడుకుంటామని, వారికి అండగా నిలుస్తామని, బిఎస్పీ సిద్దిపేటలో గెలిస్తే ప్రతి జర్నలిస్టుకు వంద గజాల స్థలం ఇస్తానన్నారు. ఎన్నికలెప్పుడొచ్చినా రిగ్గింగ్ చేస్తూ హరీష్‌రావు మెజార్టీ కోసం పాకులాడుతు న్న ఏసిపి సురేందర్‌రెడ్డిని తక్షణమే మార్చాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. అక్రమ కేసులు బనాయిస్తే, బెదిరిస్తే భయపడేది లేదని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. భారతీయ జనతా పార్టీపై ఎంతో నమ్మకం ఉండేదని, సేవ చేసే వ్యక్తికి, హరీష్‌రావుకు ధీటైన వ్యక్తి తానే అని సర్వేలో తేలినప్పటికి అసమర్థుడికి టికెట్ ఇచ్చింద న్నారు. పటాన్‌చెరులోనూ బడుగు బలహీన వర్గాల కోసం అండగా నిలబడ్డ నీలం మధుకు చివరకు అండగా నిలబడ్డది బిఎస్పీ మాత్ర మే అన్నారు. అభివృద్ధి పేరుతో తిన్న అవినీతి సొమ్మంతా కక్కిస్తాన ని, ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నా యకులు జక్కుల వెంకట్, జిల్లా అధ్యక్షులు మోహన్, నాయకులు అశోక్, పుల్లూరు ఉమేష్, పంగ బాబు, మల్లేశం, గజ్వేల్ తిరుపతి, వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేడ్ లాఖ్ పక్కా

సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్ ప్రతినిధి: సిద్దిపేట గౌరవాన్ని ఎల్లలు దాటించిన ప్రజా నాయకుడు హరీష్‌రావుకు దేడ్‌లాఖ్ మెజార్టీ ప క్కా అంటూ సిద్దిపేటలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించింది. రోజూ 18 గంటలు ప్రజల కోసంపని చేసే ప్రజా నాయకుని వెంటే మేమం తా అంటూ ముక్తకంఠంతో నినదిస్తూ ముందుకు సాగింది గులాబీ దండు. నియోజకవర్గంలోని గ్రామం, వార్డు అనే తేడా లేకుండా బిఆర్ఎస్ శ్రేణులన్నీ ప్రచార హోరును ప్రారంభించాయి. ఇప్పటికే పలు సంఘాలు, పలు గ్రామాలు ఏకగ్రీవ తీర్మానాన్ని అందిస్తున్న దరిమిళా నామినేషన్‌ల ప్రక్రియ పూర్తి కావడంతో బిఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న ప్రచారం స్థానిక గు లాబీ నేతల్లో జోష్‌ను పెంచుతోంది. ఆరుసార్లు అంతకంతకూ మెజార్టీని అందించిన సిద్దిపేటలో ఈ సారి దేడ్‌లాఖ్ పక్కా మెజార్టీలో హరీష్‌రావు గెలుపులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలంటూ నిర్వహిస్తున్న ర్యాలీ ఆకట్టుకుంది. సిద్దిపేట పట్టణంలో శుక్రవారంనాడు 35,36వ వార్డుల్లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రె డ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, అర్బన్ మండలంలోని మందపల్లి, ఎల్లుపల్లి గ్రామాల్లో సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, నం గునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో ఎంపిపి ఒగ్గు బాలకృ ష్ణలు విస్తృత ప్రచారం నిర్వహించారు.

# జోర్దార్‌గా 'దూది' నామినేషన్

- జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ
- హాజరైన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

సిద్దిపేట, నవంబర్ 10, మనం న్యూస్: సిద్దిపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమం జోర్దార్‌గా సాగింది. విద్యార్థి సంఘం, యువమోర్చ, ప్రస్తుతం బీజేపి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న దూది శ్రీకాంత్‌రెడ్డికే అధిష్టానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ అట్టహాసంగా కొనసాగింది. పూర్వపు ఏబివిపి, యువమోర్చ ప్రతినిధులతో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తన సత్తా చాటుకున్నారు దూది శ్రీకాంత్‌రెడ్డి. నాల్గవ విడత లిస్టులో దూది అభ్యర్థిత్వం ఖరారైనప్పటికీ తక్కువ సమయంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడంలో అత్యంత సక్సెస్ అయ్యారనే చెప్పవచ్చు. స్థానిక విద్యాభ్యాసం, సౌమ్యుడిగా పేరున్న దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్‌కు స్వచ్ఛందంగా తరలివచ్చిన యువకులతో సిద్దిపేట జిల్లా కేంద్ర పట్టణ వీధులు కాషాయమయమయ్యాయి. హౌజింగ్‌బోర్డు చౌరస్తా నుండి మొదలైన ర్యాలీ పాత బస్టాండ్, నర్సాపూర్ చౌరస్తా, లాల్ కమాన్, శివాజీ చౌక్‌ల మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. భారత్ మాతా కీ జై... జై శ్రీరామ్ నినాదాల హోరులో శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ ర్యాలీ జరగింది. నామినేషన్ కార్యక్రమానికి దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు, సిద్దిపేట ఇంచార్జ్ నాయిని నరోత్తంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, కొత్తపల్లి వేణుగోపాల్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు విభీషణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్, నాయకులు తొడుపునూరి వెంకటేశం, నవీన్‌రెడ్డి, దినేష్ పటేల్, దాబా నరేష్‌లు హాజరయ్యారు.

### కార్యకర్తకు టికెట్ ఇచ్చే పార్టీ బీజేపి

నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునందన్‌రావు మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తకు స్థానం ఉన్నది కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే అన్నారు. గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసిన వారు, ప్రస్తుతం నాయకులుగా కొనసాగుతున్న వారంతా కార్యకర్తలు మాత్రమేనని, నిఖాస్సైన కార్యకర్తగా పేరున్న దూది శ్రీకాంత్‌రెడ్డికి బీజేపి అధిష్టానం అభ్యర్థిగా అవకాశం ఇచ్చిందన్నారు. సిద్దిపేటలో మాత్రం మామ పోతే అల్లుడు, అల్లుడు పోతే కొడుకు బిఆర్ఎస్‌లో వారసత్వ రాజకీయం కొనసాగే అవకాశం ఉందని, మార్చాల్సిన అవసరం ఉందన్నారు. మాయలమరాటీ చందంగా సిద్దిపేటలో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరుగుతుందన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే, ఎవరైనా పోటీ చేస్తే వారిపై అక్రమ కేసులు బనాయించడం, ఆర్థికంగా బలపడనీయకుండా చేయడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలతో హరీష్‌రావు ఇక్కడ నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తున్నాడన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే పార్టీ బీజేపి మాత్రమేనని, ఈసారి ప్రజలు బీజేపిని ఆశీర్వదిస్తారని ప్రగాఢంగా నమ్ముతున్నానన్నారు. సిద్దిపేటలో హరీష్‌రావు మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ మున్సిపల్ ఛైర్మన్‌గా, పోలీస్ అధికారిగా, తహసీల్దార్‌గా, చివరికి జర్నలిస్టులు ఏం రాయాలో కూడా స్క్రిప్ట్‌ను పంపించే స్థాయికి దిగజారాడని, ప్రజాస్వామ్య పరిరక్షణకు మీడియా ఇప్పటికైనా సహజసిద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. దుబ్బాకలో మంత్రి కారుకూతలకు, అహంకారపూరిత మాటలకు ఏ విధంగా చెక్ పెట్టారో, సిద్దిపేటలోనూ అందరూ ఒక్కటై శ్రీకాంత్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.

### అహంకారానికి, ఆత్మగౌరవానికి పోటీ

### దూది శ్రీకాంత్‌రెడ్డి




సిద్దిపేటలో జరుగుతున్న పోరాటం అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య పోరాటమని బీజేపి అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అవినీతితో కోట్ల కు కోట్లు సంపాదించిన బలవంతుడికి నిఖాస్సైన కార్యకర్తకు మధ్య జరు గుతున్న పోరాటంలో ప్రజలంతా అండగా నిలవాలన్నారు. వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్న... కట్టుకున్న ఇల్లు అమ్ముకొని ఎన్నికల్లో పోటీ చేస్తున్నా... నాకు కనీసం వంద గజాల ప్లాటు కూడా లేదు. అమ్ముడుపో యాడంటూ చేస్తున్న ప్రచారాలన్నీ వందశాతం అబద్ధం. మీరే నా బలగం, మీరే నా బలం అన్నారు. ప్రజలకు మద్దతుగా పోరాడినందుకు 48 అక్రమ కేసులు పెట్టారు. అయినా ఏ రోజూ భయపడలే. మీరందరున్నారనే ధైర్య మే ముందుకు నడిపిస్తుంది. అవకాశమివ్వండి అంటూ కోరారు.

### బీజేపిలో చేరిన మాజీ కౌన్సిలర్

దూది శ్రీకాంత్‌రెడ్డి నామినేషన్ ర్యాలీ సందర్భంగా గతంలో బీఆర్ఎస్ కౌన్సిలర్‌గా కొనసాగిన బాసంగారి వెంకట్ దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు ఆధ్వర్యంలో తిరిగి బీజేపి తీర్థం పుచ్చుకున్నారు.

# తక్కెళ్ళపాడులో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్, గ్రామ నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి
- గాలి దిగిపోతున్న కారు టైర్లు - ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు
- రాబోయేది కాంగ్రెస్ రాజ్యం - జరుగుతుంది అన్ని వర్గాలకు సమన్యాయం
- రేవూరి ప్రకాశ్ రెడ్డి



దామెర, నవంబర్ 10, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కొక్కటిగా షాక్ లు తగులుతూనే ఉన్నాయి. రేవూరి ప్రకాశ్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీలో వలసల జోరు మొదలైంది. రేవూరి దెబ్బకు బిఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. తాజాగా దామెర మండలం తక్కెళ్ళపాడు బిఆర్ఎస్ సర్పంచ్ బింగి రాజేందర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పైండ్ల బిక్షపతి, సీనియర్ నాయకులు బొడ్డు రాజయ్య, ప్రధానకార్యదర్శి గోకు రవి, సీనియర్ నాయకులు గాడి మహేందర్, మాజీ వార్డ్ సభ్యులు దాడి కుమారస్వామి, దాడి నరేష్, సీనియర్ నాయకులు బొడ్డు కుమారస్వామి, సారా అలీ బాబు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి తెలంగాణ ప్రజలకు మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కుటుంబమే అన్ని రకాలుగా లబ్ధి పొందిందని మండిపడ్డారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదన్నారు. రాష్ట్ర ప్రజానీకమంతా మరోసారి మాయమాటలు నమ్మి మోసపోయే పరిస్థితి లేదన్నారు. మార్పు మొదలైందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేసారు. కేసీఆర్ పాలనపై విరక్తి చెంది అధికార బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివద్ధి శూన్యమని, కమిషన్లు దండుకోవడం తప్ప మరొకటి చేయలేదని విమర్శించారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ వైఖరితో బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం, సమాన అభివద్ధి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో బిఆర్ఎస్‌లో చేరికల జోరు

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వరంగల్ టౌన్, నవంబర్ 10, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అచ్చ మధుకర్, డివిజన్ యూత్ అధ్యక్షులు బొమ్మ ఉజ్వల్, మాజీ మార్కెట్ చైర్మన్ చింతల సదానందం, నాయకులు గజ్జి రాజు బెజ్జాల వెంకటేశ్వర్లు, భూతం సుధాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడుతూ పలువురు యూత్ నాయకులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటేసే పరిస్థితుల్లో లేరని, బిజెపికి క్యాడర్ లేదని రానున్న ఎన్నికల్లో ఆ రెండు పార్టీలో అడ్రస్ తెలంగాణలో గల్లంతవ్వడం ఖాయమని అన్నారు. పార్టీపై నమ్మకంతో చేరిన వారందరికీ ఎల్లప్పుడు పార్టీ అండగా నిలుస్తున్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపెల్లి రమణ కాంగ్రెస్ వరంగల్ యూత్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, యూత్ నాయకులు చీర్ల వీరేష్, రాయరాకుల సుభాష్, కొత్తపెల్లి అఖిల్, రాయరాకుల నరేష్, రాయరాకుల సాయి కుమార్, నరిగే సాంబ, మద్దెల బన్నీ, కొత్తపెల్లి మురళి, బిక్షపతి, రాయపూడి రాకేష్, కోరే సురేందర్, సుధాకర్, రావుల సాయి కష్ణ, నకినేని భరత్, రాయరాకుల నరేందర్, నగనబోయిన నాగరాజు, గణపతి లతోపాటు 50 మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ వస్తేనే ప్రజా సంక్షేమం..
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర





ధర్మసాగర్, నవంబర్ 10, మనం న్యూస్ : గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివద్ధి శూన్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమ పాలన జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండలంలోని దేవునూర్, సోమదేవరపల్లి, ముప్పారం, నారాయణగిరి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన విస్మరించిందని ఆమె విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిలు గా పనిచేసిన కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్యలు గ్రామాల అభివద్ధి కోసం పనిచేయలేదని, ఆధిపత్యం కోసమే పనిచేశారని ఇందిర అన్నారు. 30 సంవత్సరాలుగా వివిధ పదవులు నిర్వహించిన కడియం శ్రీహరి అప్పుడు చేయనీ అభివద్ధి, ఇప్పుడు చేస్తానంటే నమ్మవద్దని ఆమె ప్రజలను కోరారు. కడియం శ్రీహరి ఒక నియంతని, అడుగడుగున బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పదవి గుంజుకున్నాడని ఆమె విమర్శించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి తప్ప, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కటి కనబడటం లేదన్నారు. కనీసం రోడ్ల సదుపాయాలు లేవు కాని, గల్లీ గల్లికి బెల్ట్ షాపు ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలైన 1. మహాలక్ష్మి, మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. 2. రైతు భరోసా, ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్, 3 గహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 4. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, 5. యువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్, 6. చేయూత రూ.4,000 నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా ఇలాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ రాగానే అందిస్తుందని తెలిపారు. ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు ధర్మసాగర్, వేలేరు మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల చెందిన మహిళలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగాల జగదీశ్ రెడ్డి, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, పిన్నింటి తిరుపతిరెడ్డి,ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా, పిఎసిస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, వేలేరు మండల అధ్యక్షులు కత్తి సంపత్, నాయకులు మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జోడు ముంతల సంపత్ యూత్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్, జాలిగపు దుర్గయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు యామిని మాజీ ఎంపిటిసి సభ్యులు అంకం రాజకుమారి, జాలిగపు లక్ష్మి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యువజన, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య



బచ్చన్నపేట, నవంబర్ 10, మనం న్యూస్ : నేడు జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేటలో గల ఎస్వి గార్డెన్ లో జరుగనున్న ముదిరాజ్ ఆశీర్వాద సభ ను జయప్రదం చేయాలని జనగామ జిల్లా ముదిరాజ్ సంఘం మహాసభ అధ్యక్షులు నీల గట్టయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వి గార్డెన్ లో ముదిరాజు సంఘం ముఖ్య నాయకులతో వారు మాట్లాడుతూ నేడు జరుగు ఈ ముఖ్య సమావేశానికి ఎమ్మెల్సీ బండ ప్రకాష్, జిల్లా మత్స్య శాఖ రాష్ట్ర చైర్మన్ పిట్టల రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోనే ముదిరాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. పైసా ఖర్చు లేకుండానే ఉన్నతమైన స్థానాల్లో పదవులు బాధ్యతలు అప్పగించింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వంకే సాధ్యమైంది అన్నారు. ముదిరాజులను గుర్తించిన కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులకు కుంటలకు హక్కులు కల్పించి చేపలు పట్టడానికి, అమ్ముకోవడానికి పెద్దపీట వేశారని అన్నారు. ముదిరాజుల గాను వలలను, వాహనాలను, ఉచితంగా చెరువులలో చేప పిల్లలను అందించడం కేసీఆర్ తోనే సాధ్యమైందని, రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానాన్ని ముదిరాజులకు కల్పించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ పంపించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ని గెలిపించుకుంటే ముదిరాజులకు రానున్న రోజుల్లో మరింత అభివద్ధికి దోహదపడతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇందుకు ముదిరాజులు ఏకతాటిగా నిలబడి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపుకు కషి చేసేందుకే ఆశీర్వాద సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జమగామ జిల్లా చైర్మన్ నీల రాజు, మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్లు నిమ్మల స్వామి, వొద్ది వెంకటయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య, ముదిరాజ్ సంఘం యూత్ మండల అధ్యక్షుడు నీల రమేష్, ముదిరాజు సంఘం మండల ఉపాధ్యక్షుడు పంబాల మల్లేషం, ముదిరాజ్ సంఘం నాయకులు పెరబోయిన పర్షరాములు, ఎద్దు రమేష్, ఐలయ్య, ఎద్దుమురళి, నర్సింహులు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిటిసి ఎరువుల రాజు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సింగపురం ఇందిర



కాజీపేట, నవంబర్ 10, మనం న్యూస్ : కాజీపేట మండల పరి ధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఎరువుల రాజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇందిర ఆధ్వర్యంలో శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు గుట్టలోని వెంకటేశ్వర్ల స్వామిని దర్శించుకున్న అరూరి రమేష్



వర్ధన్నపేట, నవంబర్ 10, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజ కవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరూరి రమే ష్ మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా హాసన్ పర్తి ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రై తు బంధు సమితి జిల్లాకో ఆర్డినేటర్ లలితా యాదవ్, ఎంపిపి, జడ్పీటీసీ, డివిజన్ కార్పొరేటర్లు, అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసి లు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ కాదు అప్పుల తెలంగాణ చేశారు

- కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి





నర్మెట్ట, నవంబర్ 10, మనం న్యూస్ : కాంగ్రెస్ పథకాలని కాపీ కొట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ బంగారు తెలంగాణ అంటూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని నమ్మి మరోసారి ప్రజలు ఓటు వేసి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగను నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బొమ్మకూర్, కన్నెబోయిన గూడెం పలు తండాలలో శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేజీ టు పీజీ ఉచిత విద్య పంట నష్టం రుణమాఫీ నిరుద్యోగ భతి నేటికి అమలు కాలేదని ఉద్యోగాలు ఉపాధి లు కరువై యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు బంగారు తెలంగాణ మాట దేవుడెరుగు అప్పుల తెలంగాణ మారి పేపర్లు లీకు ప్రాజెక్టులు వీకు అన్న చందంగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. జడ్పిటిసి గా ఎమ్మెల్యేగా తన సేవలందించి మండలాన్ని అభివద్ధి చేసిన స్థానికుడైన కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసి సెల్ అధ్యక్షుడు బండి అశోక్, కిషన్, సేల్ అధ్యక్షుడు చెవుల పరుశరాములు, మాజీ సర్పంచులు ధరావత్ లక్ష్మి లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, సీనియర్ నాయకులు దేవులపల్లి భాగ్యమ్మ, ఇనుగోల రవీందర్ రెడ్డి, భూసా అంజయ్య, ముద్దం గట్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అరూరికి మద్దతు తెలిపిన గౌడ కులస్తులు



వరంగల్ టౌన్, నవంబర్ 10, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 64, 46 వ డివిజన్లకు చెందిన గౌడ కులస్తులు బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలోని అరూరి రమేష్ నివాసంలో డివిజన్ కార్పొరేటర్లు అవాల రాధిక రెడ్డి, మునిగల సరోజన - కరుణాకర్ అధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ వినోద్, గౌడ సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, సంపత్ గౌడ్, సదానందం గౌడ్, సంపత్ గౌడ్, అఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గడపగడపకు ప్రచారం



మల్లూర్, నవంబర్ 10, మనం న్యూస్ : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోనీ పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్, మంథని నియోజిగవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అధేశాల మేరకు మేనిఫెస్ట్ గడప గడపకు ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలా యాదగిరిరావు ఉప సర్పంచ్ తోట రాజేశ్వరావు మల్లూర్ రావు మండల బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజర్ అక్కినబోయిన సమ్మయ్య ముధిరాజ్, వార్డు సభ్యులు పట్టి రాజమ్మ, మండల నాయకులు రౌతు భీమయ్య, పంతకాని సురేష్, ఇండ్ల సారయ్య, మద్యాల లక్ష్మణ్, గంధం రవి, తోకల సమ్మయ్య, చెన్నవేణి, తిరుపతి, పోతారజు కార్య కర్తలు పాల్గొన్నారు.

## మురుమురు జిపిలో ఆరోగ్య మేళా



వాజేడు, నవంబర్ 10, మనం న్యూస్ : వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ లో వాజేడు వైద్యులు కొమరం మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య మేల, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 సంవత్సరాలు పైబడిన వారందరికి ఆక్రమిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఆశ వర్కర్లతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తూ ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచిస్తూ ఫ్రైడే డ్రై కార్యక్రమం చేశారు. రక్తపోటు మధుమేహం ఉన్నవారికి నెలసరి మందులు పంపిణీ చేశారు అదేవిధంగా గర్భవతులు, బాలింతలు, క్షయ వ్యాధిగ్రస్తులను పరీక్షించారు. క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియపరిచారు. దోమల బారి నుండి దోమతెరలు వాడాలని వ్యవసాయ పొలాల్లో మందులు పిచికారి చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఏఎన్ఎం కన్యాకుమారి, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు అరుణ, ప్రసన్న, కన్నమ్మ లక్ష్మి, జానకి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం



వెంకటాపురం నూగురు, నవంబర్ 10, మనం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్య శుక్రవారం మండలంలో విస్తత ప్రచారం నిర్వహించారు. తన పర్యటనలో భాగంగా మొదట యాకన్న గూడెం గ్రామం నుండి ప్రారంభమైన ఆయన ప్రచార యాత్ర ఏదిరా సురవీడు కొండాపురం ఆలు బాగా అబ్బాయి గూడెం రామచంద్రాపురం వీరభద్రవరం పాత్ర పురం గ్రామాల మీదుగా సాగింది. ఆయన ప్రచార సాగించిన ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఉదయం వీరయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోసారి భద్రాద్రి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని, కార్యకర్తలందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు జోష్ నెలకొన్నది. జై కాంగ్రెస్ నినాదాలతో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రజలు హుషారుగా ఆయన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, వెంకటాపురం పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రావు, జడ్పిటిసి పాయం వెంకటరమణ, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడం సాంబశివరావు, వైస్ ఎంపీపీ, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు సీతాదేవి, రవికుమార్, బాలసాని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల రమేష్, మన్యం సునీల్, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

- వేల సంఖ్యలో జనసైనికులు, బీజేపీ కార్యకర్తలతో నామినేషన్ ర్యాలీ




కుత్బుల్లాపూర్, నవంబర్10, (మనం న్యూస్): ఎన్నికల నామినేషన్ స్వీకరణకు ఆఖరి తేదీ నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ వేలాదిమంది జనసైనికులతో,బీజెపి కార్యకర్తలతో గాజులరామారంలోని చిత్తారమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ ర్యాలీగా నామినేషన్ కు బయలుదేరి, రిటర్నింగ్ ఆఫీసర్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ వేసిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... గత 30 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ ప్రజలతో మమేకమై ఎల్లప్పుడు వారికి అందుబాటులో ఉంటూ సేవ చేశానని, ఈ ఎన్నికలలో కమలం గుర్తుకు ఓటేసితననుభారీమెజారిటీతోగెలిపించవలసిందిగాప్రజలను కోరారు.

## విజయలక్ష్మి జ్యువెలర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 10, (మనం న్యూస్): వినియోగదారులకు విభిన్న రకాల బంగారు ఆభరణాలను అందుబాటులో ఉంచాలని, వారి మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఎల్ బినగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్మాన్ ఘాట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విజయలక్ష్మి జ్యువలర్స్ ను తెలంగాణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు రాఘవా చారితో కలిసి ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్బంగా విజయలక్ష్మి జ్యువలరీ మేనజింగ్ డైరెక్టర్ చోళ్ళేటి అశోక్, చోళ్ళేటి అరుణ్ మాట్లాడుతూ సొంతా మేకింగ్‌తో, కస్టమర్స్‌కి నచ్చిన విదంగా నాణ్యమైన ఆభరణాలను, తక్కువ ధరలతో బెస్ట్ అందరికీ అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎంతో నమ్మకంతో తమ సొంతంగా ఆభరణాలను మగువలకు మెచ్చే విధంగా సరికొత్త డిజైన్‌లతో అందుబాటులో ఉంచామని వివరించారు.

## సబితా ఇంద్రారెడ్డి నామినేషన్‌కు భారీగా తరలిన జల్‌పల్లి మున్సిపాలిటీ నేతలు



ఎల్బీనగర్, నవంబర్ 10, (మనం న్యూస్): మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పి. సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం మహేశ్వరం మండలంలోని నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బి ఫారం సమర్పించడానికి ర్యాలీగా వెళుతున్న సందర్భముగా జల్ పల్లి పురపాలక సంఘం షాహీన్ నగర్, ఎర్రకుంట,జల్ పల్లి, శ్రీరామ్ కాలనీ, వాదియే ముస్తఫా, వాదియే సాలెహీన్, పహాడీషరీఫ్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల సంఖ్యలో భారీగా విజయోత్సవ శోభాయాత్రను తలపించేలా ద్విచక్ర వాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జల్ పల్లి పురపాలక సంఘం రీప్రెజెంటేటివ్ వైస్ చేర్మెన్ సయ్యద్ యూసుఫ్ పటేల్, కోఆప్షన్ సభ్యుడు సురెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఇక్బాల్ బిన్ ఖలీఫా, కౌన్సిలర్లు పల్లపు శంకర్, లక్ష్మి నారాయణ, శంషోద్దీన్, మజహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, మీడియా వారియర్ వాసు బాబు, వార్డ్ అధ్యక్షుడు పి నాగేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ పటేల్, సత్తి రెడ్డి, గోపాల్ రెడ్డి, వై. జంగయ్య, మతిన్ పటేల్, సయ్యద్ అబ్బాస్, ఇద్రీస్, జీషాన్, అనుభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఇద్దరు ఐపీఎస్ అధికారులు



ఎల్బీనగర్, నవంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఇండియన్ పోలీస్ సర్వీసెస్ 2006 బ్యాచ్‌కు చెందిన ఉత్పల్ కుమార్ నస్కర్ ను 48-ఇబ్రహీంపట్నం, 49-ఎల్బీనగర్, 50-మహేశ్వరం, 51-రాజేందర్ నగర్ నియోజకవర్గాలకు మరియు ఇండియన్ పోలీస్ సర్వీసెస్ 2011 బ్యాచ్ కు చెందిన అజిత్ సింగ్ యాదవ్‌ను 52-శేరిలింగంపల్లి, 53-చేవెళ్ల, 83-కల్వకుర్తి, 84-షాద్ నగర్ రంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గాలకు పోలీస్ పరిశీలకులుగా నియమించిందని రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లాకు చేరుకొన్న వీరిద్దరిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ విభాగం వారు జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# బిఆర్ఎస్ అవినీతి పాలన అంతమొందించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్



ఎల్బీనగర్, నవంబర్ 10, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన అంతమొందించేందుకు ప్రజలంతా ఏకధాటిపై రావాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ అన్నారు. శుక్రవారం నాగోల్‌లోని బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఇంటికి మద్దతు కోరుతూ వచ్చాడు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ గతంలో బీసీ దళపతి అయిన ఆర్ కృష్ణయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, ఈసారి ఎల్బీనగర్‌లో బీసీ బిడ్డ అయిన మధు యాష్కీ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతామని అన్నారు. బీసీలను రాజకీయ పార్టీలు ఓటు వేసే యంత్రాలు గానే గుర్తిస్తున్నారా తప్ప, రాజ్యాధికారంలో వాటా ఇస్తలేరని అన్నారు. బిఅర్ఎస్ పాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని అన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ వందల కోట్లు సంపాదించుకున్నాడు తప్ప ప్రజల కోసం ఏమీ చేయలేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీని ప్రజలు గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేపట్టారని, ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఉపయోగపడే పనులు చేయలేదని ఆయన విమర్శించారు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి కల్వకుంట్ల కుటుంబం ఒకటే బంగారు కుటుంబంగా మారిందని, పేద ప్రజల బతుకులు మారలేదని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. విద్యావంతుడు రాజకీయవేత్త అయిన మధుయాష్కిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజి గూడా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, మమత నగర్ కాలనీ ప్రతినిధులు అమరేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు పండరినాథ్, రాపోలు నరసింహ, గడ్డం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలు పక్కా అమలు చేస్తాం

- బీఆర్ ఎస్ మాటలు భూటకం
- 10 ఏళ్లు మోసం చేశారు మళ్లీ మోసం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్, నవంబర్ 10, (మనం ప్రతినిధి): తాండూరులో కాంగ్రెస్ పార్టీ కదనోత్సాహాన్ని ప్రదర్శించింది. తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా శుక్రవారం తాండూరు పట్టణంలో అట్టహాసంగా ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ర్యాలీలో అభ్యర్థి మనోహర్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహరాజ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక వాహనంపై నుంచి ప్రజలకు, ఓటర్లు అభివాదం చేశారు. అక్కడి నుంచి ర్యాలీ ఇందిరా చౌరస్తా, వినాయక్ చౌక్, శాంత్ మహల్ చౌరస్తా, భద్రేశ్వర చౌరస్తా, గాంధీ చౌక్, మర్రి చెట్టు కూడలి మీదుగా కొనసాగింది. ఈ ర్యాలీలోని తాండూరు నియోజకవర్గంలోని వివిధ మండలాలు, తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి జై కొడుతూ నినాదాలు చేశారు. కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పురవీధుల్లో కాంగ్రెస్ ర్యాలీ కదనోత్సాహాన్ని తలపించింది. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం సాధ్యపడుతోందన్నారు. ప్రజలందరు ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుకుంటున్నారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అన్నారు. బీఆర్ఎస్ అరాచక పాలనకు గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్బీఎల్ శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి కల్వ సూజాత, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సునితా సంపత్, నాయకులు అబ్దుల్ రవూఫ్, పట్లోళ్ల నర్సింలు, సాయిపూర్ బాల్ రెడ్డి, బంటుమల్లప్ప, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, మసూద్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే....

- ఉచిత విద్య వైద్యం
- భాజపా అభ్యర్థి అందెల శ్రీరాములు



ఎల్బీనగర్, నవంబర్ 10, (మనం న్యూస్): కమలం వెంటేనన్న పీవీటీ మార్కెట్ యాజమానులు సరూర్ నగర్ డివిజన్ కొత్తపేట పీవీటీ మార్కెట్‌లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం, అభివృద్ధి పనులపై హామీ ఇచ్చారు. అంతకు ముందు డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ నివాసంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, డివిజన్ అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, కట్టెల శివ, రవితేజ, పరమేశ్, కార్తీక్, అశోక్ గుప్తా, శ్రీకాంత్, శ్రీధర్, భిక్షపతి పీవీటీ మార్కెట్ మర్చంట్ అధ్యక్షులు ధనుంజయ్, శ్రీనివాస్, సత్యనారాయణ, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి బేరి రామచంద్రన్న ప్రభంజనం



పరిగి, నవంబర్ 10, (మనం న్యూస్) : పరిగి నియోజకవర్గంలో ప్రజలు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి రాజకీయాలు చూస్తూనే ఉన్నాం. ఏ రాజకీయ నాయకుడు కూడా పరిగి అభివృద్ధికి నోచుకోలేదు, ప్రజల కష్టాలను గుర్తించలేదు, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. మళ్లీ ఇన్నేళ్ళకు స్వతంత్ర అభ్యర్థిగా మంచి మనసున్న వ్యక్తిగా సామాజిక సేవారత్న భేరి రామచంద్రన్న శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు పరిగి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిగి నియోజకవర్గానికి మంచి రోజులు వస్తాయని ఆయన నాయకత్వంలో పరిగి లో అభివృద్ధి జరుగుతుందని ఆయనకు మా పరిగి ప్రాంతం ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని బ్రహ్మరథం పడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ నా మీద ఉన్న అభిమానానికి పరిగి ప్రజలకు కృతజ్ఞతలు అన్నారు. మీరు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పరిగి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి దేశవ్యాప్తంగా వినిపించేలా తీర్చిదిద్దుతానని అన్నారు. పరిగి ప్రాంత అభివృద్ధే నా గుండె చప్పుడు అని అన్నారు. నేను రాజకీయ నాయకుని కాదు ప్రజా సేవకుని అని అన్నారు. పరిగి ప్రజల కోసమే నా జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు.

## పరిగి అసెంబ్లీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా

- భేరి రాంచందర్ యాదవ్



పరిగి, నవంబర్ 10, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు భేరిరాంచందర్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. పరిగి నియోజకవర్గ పరిధిలో బిసిలు అధికసంఖ్యలో ఉన్నారనీ..కానీ ఇప్పటి వరకు బిసిల చేతికి అధికారం అందలేదని, ఉన్నత వర్గాలకు చెందిన నాయకుల చేతి పాలన పగ్గాలు అందాయని ఆయన అన్నారు. రాజ్యాధికారం కోసం పోరాటాలు చేయడమే కాకుండా బరిలో దిగితేనే అధికారం అందుతుందన్న లక్ష్యంతో ప్రస్తుతం ఎన్నికల బరిలోకి దిగినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ అనంతరం బిసిసంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారితో మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలనీ, అండగా నిలవాలని కోరారు.

## కోడంగల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిరుద్యోగులు

- నామినేషన్ దాఖలు చేసిన రాథోడ్
- సూర్యనాయక్, ప్రభాకర్ ముదిరాజ్




కోడంగల్, నవంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడంగల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిరుద్యోగులు సైతం బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేని బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకే బరిలోకి దిగుతున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ పత్రాలను సమర్పించిన వారిలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన రాథోడ్ సూర్యనాయక్, బిసి సామాజిక వర్గానికి చెందిన ప్రభాకర్ ముదిరాజ్ లు ఉన్నారు.. వీరిలో ఉద్యమ నేపథ్యం, గిరిజన హక్కుల పోరాట సమితి నాయకుడు రాథోడ్ సూర్యనాయక్ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బరిలో నిలిచారు.. ప్రస్తుతం మరోసారి బరిలోకి దిగినారు. మరోవ్యక్తి ప్రభాకర్ ముదిరాజ్ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి సారిగా బరిలోకి దిగుతున్నారు. ఇద్దరు కూడా ఉన్నత విద్యనభ్యసించినవారే స్థానికులు కూడా. నియోజకవర్గ పరిధిలోని ఉద్యమనాయకులు, నిరుద్యోగులు తప్పకుండా మావైపు ఉంటారనే ధీమాతో బరిలోకి దిగుతున్నారు. ఒక్కప్పుడు సాదాసీదాగా ఉన్న కోడంగల్ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కోడంగల్ పేరు మారుమోగుతుంది. కోడంగల్ అసెంబ్లీ గా ఏర్పడినప్పటి నుండి నేటి దాకా ఏవైనా రెండు పార్టీల మధ్యనే ఎన్నికల పోరు జరిగేది. ఇప్పటి వరకూ కూడా ప్రధానంగా కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ ఎస్ అంటూ రెండు పార్టీల మధ్య నువ్వా?-నేనా? ఎన్నికల పోరు అన్నట్లు జరుగుతుంది. దేశ రాజకీయాలలో పేరుగాంచిన రేవంత్ రెడ్డి మరియు గత ఎన్నికల్లో రేవంత్‌ను ఢీకొని విజయం సాధించిన పట్నంనరేందర్ రెడ్డి లు తనదైన శైలిలో ఒకరిని మించి మరొకరు ఎత్తుగడలు వేస్తూ ప్రజల్లోకి దూసుకెళ్తున్న తరుణంలో బడుబలహీన వర్గాలకు చెందిన నిరుద్యోగులు రాథోడ్ సూర్యానాయక్, ప్రభాకర్ మందిరాజు లను కోడంగల్ ప్రజలు అక్కున ఆదరిస్తారా? లేకా రేవంత్ రెడ్డి, పట్నంనరేందర్ రెడ్డి ధాటికి తట్టుకోలేకా కొట్టుకు పోతారా చూడాలి మరి.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- బిఆర్ఎస్ కి చెందిన ముఖ్య నాయకులు జంప్
- హస్తం గూటికి తాండూరు, బషీరాబాద్ ఎంపీపీలు
- కాంగ్రెస్లోకి ఎల్మకన్నె, యాలాల పీఏసీఎస్ చైర్మన్లు
- అదేబాటలో కౌన్సిలర్లు, డైరెక్టర్లు, నేతలు
- ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి

వికారాబాద్, నవంబర్ 10, (మనం ప్రతినిధి): తాండూరులో పార్టీల జంపింగ్‌లకు బ్రేకులు పడటం లేదు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి, కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి జోరుగా దిమ్మదిరిగే షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, డైరెక్టర్లు హస్తం గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. శుక్ర వారం తాండూరు పట్టణం కోడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన సమక్షంలో తాండూరు ఎంపీపీ సంగెం అనితా రవీందర్ గౌడ్, బషీరాబాద్ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్, తాండూరు మండలం ఎ ల్మకన్నె. పీఏసీఎస్ చైర్మన్ సంగెం రవీందర్ గౌడ్, యాలాల పీఏసీఎస్ చై ర్మన్ సురేందర్ రెడ్డి. బషీరాబాద్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏడు మంది డైరెక్టర్లు, బషీరాబాద్ మండలం కొర్విచెడ్ సర్పంచ్ శోభా రాణి, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రవీణ్ గౌడ్, భీంసింగ్ రాథోడ్, మాజీ కౌన్సిలర్లతో పాటు దాదాపు 100 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పా ర్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మాజీ జెడ్పీటీసీ రాకేష్ మహరాజ్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలి

- యువత మహిళల సమస్యలపై పోరాడుతా
- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి





హుజూర్‌నగర్, నవంబర్ 10, (మనం న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉండే మీ బిడ్డగా నను ఆశీర్వధించి గెలిపించాలని సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో సీపీఎం పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లు లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం హుజూర్‌నగర్ పట్టణంలో పార్టీ శ్రేణులతో రోడ్డు షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాధ పార్టీని, ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తున్న పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సీపీఎం అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గ్రామాల్లో అంతర్గాత రహదారులు, పట్టణాల్లో రింగ్‌రోడ్డులు, మహిళల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇండ్లు లేని వారికి ఇంటిస్థలం, గృహనిర్మాణంకు ఆర్థికసాయం అందేలా పోరాడాతా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు మల్లంపల్లి సారయ్య, పుణ్యావతి, నాగారపు పాండు, పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, పాండునాయక్, వట్టేపు సైదులు, అనంత ప్రకాష్, పారెపల్లి శేఖర్‌రావు, పోషనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మునుగోడు, నవంబర్ 10, (మనం న్యూస్): మునుగోడు మండలంలోని పలూ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం రోజున ఇంటింటా వాడ వాడ తిరుగుతూ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో ప్రచారం చేశారు వారికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ప్రజలకు మేనిఫెస్టో గురించి తెలిపారు. ప్రచారంలో భాగంగా కళా కారులు డప్పు చప్పులతో నృత్య కళా ప్రదర్శన చేశారు. హ్యాట్రిక్ గెలుపు కాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో. సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటీసీలు, నాకు ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బైక్ ర్యాలీతో బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



మునుగోడు, నవంబర్ 10, (మనం న్యూస్): మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామంనుండి కాంగ్రెస్ నాయకులు భారీగా బైక్ ర్యాలీతో శుక్రవారం రోజున కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా నాయకులు కార్యకర్తలు 'జై కాంగ్రెస్ జై కోమటిరెడ్డి' అంటూ నినాదాలతో భారీగా బైక్ ర్యాలీ చేపట్టారు మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో. తీగల స్వామి, వరికుప్పల వెంకన్న, ఉడుత గణేష్, శ్రవణ్, రామచంద్రం, యాదయ్య, గుర్రం వెంకటయ్య, కొమ్మ సైదులు, స్వామి, ఉడుత సైదులు, తీగల జాని, తీగల శంకర్, దోటి వెంకన్న, ఉడుత శంకర్, లతీపు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల నుండి బిజేపి పార్టీలో చేరికలు



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10, (మనం న్యూస్): మండలంలోని నారాయణపురం, గుజ్జ, కడపగండితండా, బోటిమిదితండా గ్రామాల నుండి పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు శుక్రవారం మునుగోడు నియోజక వర్గ బిజేపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ఆద్వర్యంలో బిజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎమి లేదని ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రేస్ తగిన బుద్ధి చెప్పాలని అయన అన్నారు. బిజేపి పార్టీ గెలుపు కోరకు ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిపి గుత్త ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 10, (మనం న్యూస్): మండల కేంద్రానికి చెందిన ఎంపిపి గుత్త ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి శుక్రవారం మునుగోడు కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆద్వర్యంలో మునుగోడులోని కాంగ్రేస్ పార్టీ క్యాంప్ కార్యలయంలో శుక్రవారం కాంగ్రేస్ పార్టీ తీర్ధపుచ్చుకున్నారు. అయనతో పాటు వెంకంబాయితండాకు చెందిన పలువురు నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



హుజూర్‌నగర్, నవంబర్ 10, (మనం న్యూస్): పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇంఛార్జ్‌లు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హమీలు 6గ్యారెంటీ పథకాలు 100 శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 221వ బూత్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో, 223బూత్‌లో ఎండీ. అజీజ్‌పాషా, ఎస్‌కే. మోయిన్, అజ్జు, చెక్కరాల లక్ష్మణ్, భాషా, నాగమణి, స్వాతి, వీరబాబు, నుర్జహాన్, 218బూత్‌లో బంటు సైదులు ఆధ్వర్యంలో, 229బూత్‌లో కోలపూడి యోహాన్, రామకృష్ణ, దుగ్గి సైదులు, కాంతయ్య, వేముల నరేష్, 210బూత్‌లో యడ్ల విజయ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు తన్నీరు మల్లిఖార్జున్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. ముస్తఫ, కుక్కడపు మహేష్, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గరిడేపల్లి, నవంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాదించి అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు శుక్రవారం వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరం కాలంలో జరిగిన అభివద్ధి మళ్ళీ తనని గెలిపిస్తుందని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహమీని నెరవేర్చానన్నారు. పార్టీలో చేరిన వారిలో దేశబోయిన కృష్ణయ్య, లింగమ్మ, ఉమ, రవి, నాగేంద్ర, బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, కుక్కడపు గుర్వయ్య, జక్కుల వీరయ్య, నగేష్‌రాథోడ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి



మేళ్ళచెర్వు/చింతలపాలెం, నవంబర్ 10, (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాలలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.గట్టు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మేళ్ళచెర్వు మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన శ్రీ రామ రక్ష వంటి దని మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ప్రజలందరూ పనిచేసే నాయకుడినే గుర్తించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుగోడు గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం





- అత్యధిక మెజారిటీతో ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారు
- నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- జనసంద్రహంగా మారిన మునుగోడు

మునుగోడు, నవంబర్ 10, (మనం న్యూస్): మునుగోడు నియోజకవర్గం చండూర్ ఆర్డీవో ఆఫీస్‌లో శుక్రవారం రోజున ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి భారీ వాహన ర్యాలీతో బయలుదేరిన రాజగోపాల్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. సిపిఐ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. కెసిఆర్ కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని వారిని గద్దె దించడమే తమ లక్ష్యమని ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. మనుగోడు, నారాయణపురం, నాంపల్లి, చౌటుప్పల్, మండలాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు, నాయకులు, జడ్పిటిసిలు, నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్, ఏలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనంత వీనా స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాధరంగ ఆహ్వానించారు. రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఎంపీపీ ఏవీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం

నడిగూడెం, నవంబర్10(మనం న్యూస్): మరోసారి కోదాడ గడ్డపై గులాబీ జెండ ఎగరవేయడం ఖాయమని కోదాడ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఇంఛార్జి శశిధర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని వల్లపురం, సిరిపురం, నారాయణపురం కాగిత రామచంద్రపురం, వెంకట్రాంపురం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారి పాల్గొని మాట్లా డుతూ కోదాడ ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగిందని ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటలో, మ్యానిఫెస్ట్ విడుదలలో ప్రచారంలో ఎట్లైతే ముందు ఉందో రేపు జరిగే



ఎన్నికల్లో కూడా విజయం సాధించడంలో బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తెలిపారు. ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన పథకాలన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదయ, మొక్క రామయ్య, నాగేందర్, సురేందర్‌రెడ్డి, పాతకోట్ల నాగేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ నాయకులు ఖలీల్ అహ్మద్, కృష్ణ, దాసరి శ్రీను, బొల్లం శ్రీను, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్‌గా పటేల్ రమేష్‌రెడ్డి




సూర్యాపేట టౌన్, నవంబర్ 10, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి పడ్డ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి వెల్లడించిన తుది జాబితాలో రమేష్‌రెడ్డి పేరు లేకపోవడంతో, ఆయన తన కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదన చెందారు. దీంతో పటేల్ అనుచరులు అదే రాత్రి జాతీయ రహాదారిపై కొంత సేపు నిరసన తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్‌రెడ్డి మాట్లాడుతూ. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వకుండా కొంతమంది అడ్డుకున్నారని, ఇది కేవలం మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించేందుకు జరిగిన కుట్ర అని, ఎంతో నమ్మించి చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం, రేవంత్ రెడ్డిలు మోసం చేశారని ఆరోపించారు. ఏదిఏమైన తను తప్పకుండా ఎన్నికల బరిలో స్వాతంత్ర్య అభ్యర్థిగానైనా పోటి చేస్తానని, ప్రజల మద్దతు తనకు ఉందని, తన ముఖ్య అనుచరులు, నాయకులు, కార్యకర్తల అభిష్టంమేరకు పోటి చేస్తానని, మంత్రిని మరోసారి గెలిపించాలని చేసిన పని అని, దీనికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులతో కలిసి మరోసారి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు.

## బిఎస్పీలో చేరికలు



సూర్యాపేట టౌన్, నవంబర్ 10, (మనం న్యూస్): నియోజకవర్గం పరిధిలోని దురాజ్‌పల్లి, జయరాం గుడి తండాకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు శుక్రవారం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువ కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో నల్లబోతు లింగయ్య, గణేష్, నాగయ్య, లచ్చిరాం, చాంప్ల, చందు,పంతుల,రాము,లచ్చు,బుజ్జి,సాలమ్మతదితరులు ఉన్నారు.

## దళితబంధు పేర కోట్ల రూపాయలు చేతులు మారాయి



తుంగతుర్తి, నవంబర్ 10, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన దళితబంధుపేర నియోజకవర్గంలో కోట్ల రూపాయలు చేతులుమారాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ విమర్శించారు. శుక్రవారం తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ తన బొందను తానే తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసిన తనకు అడుగడుగున అవమానాలే జరిగాయని, స్థానికేతరుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఇక్కడి స్థానికులను అవమాన పరిచారని, దళితబంధు తీసుకువచ్చి దళితుల మధ్య అగాధం సృష్టించారని, మోసపూరితమాటలతో దళితుల ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని అన్నారు. అన్ని రకాల అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేను ఓడించాల్సిన సమయం ఆసన్నమైందని, తాను గ్రామా గ్రామాన పార్టీకి నిస్వార్థంగా పని చేస్తు జెండా గద్దెలు నిర్మించి ప్రజలకు దగ్గరయ్యానని అలాంటి నన్ను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన నిజాయితీ, స్వరాష్ట్రం ఏర్పాటులో ఉద్యమ పోరాట స్ఫూర్తిని, తన సామాజిక వర్గ బలాన్ని గుర్తించి తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్‌ను ఇచ్చిందని పేర్కొన్నారు. టికెట్‌ను ప్రకటించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరోసారి ఆశీర్వదించండి



సూర్యాపేట టౌన్, నవంబర్ 10, (మనం న్యూస్): సూర్యాపేటలో రెండు సార్లు విజయం సాధించి, ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించండని మంత్రి తండ్రి గుంటకండ్ల చంద్రారెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడకముందు, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సూర్యాపేట, 2014 తర్వాత బిఆర్ఎస్ పాలనలో జరిగిన పురోగతిని చూసి మీ అమూల్యమైన ఓటును వేయాలన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం, పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఏకమై గులాబి పార్టీని గెలిపించాలని కోరారు.

## నైపుణ్యాలపై శిక్షణ తరగతులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 10, (మనం న్యూస్): తెలంగాణ గిరిజన మహిళా డీగ్రీ కళాశాల విద్యార్థినిలకు ఉద్యోగ నైపుణ్యాలను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ పై శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సునీల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు అనంతరం ఉద్యోగం ఎలా సాధించాలి, ఏఏ విషయాలపై అవగాహన కలిగి ఉండాలి, త్వరగా ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఎలా అనే విషయాలపై విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అవగాహనతో ఉండాలని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణ, హెచ్ఓడి బి రమ్య, సునీత, టాస్క్ సమన్వయకర్త రాధిక, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల్లో ఉండేవాడిని...పిలిస్తే పలుకుతా

- నామినేషన్ సందర్భంగా మీడియాతో వనమా



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 10, (మనం ప్రతినిధి): నేను టూరిస్టును కాదు ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను. ఈ గడ్డ వనమా అడ్డా ఐదు సంవత్సరాలకు ఓసారి పారాషూట్ వేసుకొని వచ్చేవాడ్ని కాదని, పిలిస్తే పలికే, ప్రజల్లో ఉండే వాడినని కొత్తగూడెం బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో ఎంఎల్సి తాతా మధుతో కలిసి మాట్లాడారు. చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే వారితో పాటు ఇతర పార్టీల వారు ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వారి మాటలు నమ్మొద్దని ఓటర్లకు సూచించారు. నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. అటువంటి నాయకుడిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మంచినీటి కోసం అల్లాడే ప్రజల దాహార్తిని కిన్నెరసాని జలాలను తీసుకువచ్చి తీర్చిన మహానుభావుడు వనమా అని తాతా మధు కొనియాడారు. త్వరలో గోదావరి జలాలను సైతం కొత్తగూడెం నియోజకవర్గానికి తీసుకువచ్చేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 76 జీవో ద్వారా కొత్తగూడెం ప్రజలకు పట్టాలి ఇప్పించిన ఘనత వనమాదైన అన్నారు. అండర్ బ్రిడ్జి మొర్రెడు వాగు బ్రిడ్జి, గోధుమ వాగు బ్రిడ్జి ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వనమాను గెలిపించాలని కోరారు. 3000 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వనమా వెంకటేశ్వరరావు గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేణి లాభాల్లో సింహభాగం కార్మికులకు బోనస్గా ఇచ్చిన ఘనత కేసీఆర్దే అన్నారు. కెసిఆర్ కు సింగరేణి, తెలంగాణ ప్రజలు రెండు కళ్ళు అన్నారు. 60 సంవత్సరాల చరిత్రలో ఏ పార్టీ చేయలేని అభివృద్ధిని సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపారన్నారు. అన్ని పథకాలు రాష్ట్ర ప్రజలకు అందాలంటే రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని కొత్తగూడెంలో వనమ వెంకటేశ్వరరావు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వనమాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే హరిప్రియ ప్రచార జోరు



గార్ల, నవంబర్ 10, (మనం న్యూస్): గార్ల మండలంలో ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నాడు గార్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం, చిన్న కృష్ణాపురం, పెద్ద కిష్టాపురం, ముల్కనూరు గ్రామపంచాయతీలో ఆమే ప్రచారం జోరుగా నిర్వహించారు, ఈ సందర్భంగా పెద్ద కిష్టాపురంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే హరిప్రియకు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం హరిప్రియ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని బిఆర్ఎస్ పార్టీతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షపాతని అన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఇల్లందు నియోజకవర్గాన్ని ప్రధమ స్థానంలో నిలిచేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పి ఛైర్పర్సన్ ఆంగోతు బిందు, ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,ఎంపిటీసిల ఫోరం మండల అద్యక్షులు శీలంశెట్టి రమేష్, చిన్న కిష్టాపురం ఎంపిటీసి పరంగణి, కోఆప్షన్ సభ్యులు ఖధీర్ బాబా, గార్ల పట్టణ అద్యక్షులు గాజుల గణేష్ గ్రామ శాఖ అద్యక్ష కార్యదర్శు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబలను పరామర్శించిన ఉషా దయాకర్ రావు



పాలకుర్తి, నవంబర్ 10, మనం న్యూస్ : మండల కేంద్రంలోని చెన్నూర్ గ్రామంలో మూల యాదయ్య, కారుపోతుల అంజయ్య అత్త మాదాసు లచ్చమ్మ (70) అనారోగ్యం తో మతి చెందగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణభివద్ధి శాఖ మంత్రి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు మతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన ధైర్యం చెప్పారు. వారితో పాటు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, సహకార సొసైటీ బ్యాంకు వైస్ ఛైర్మన్ కారుపోతుల వేణు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, చెన్నూరు గ్రామ సర్పంచ్ పుస్కూరి పార్వతీ రాజేశ్వరరావు, చెన్నూరు గ్రామ ఎంపిటీసి పుస్కూరి కళింగ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎండి నాజర్, చెన్నూరు గ్రామ రైతు కోఆర్డినేటర్ కారుపోతుల వెంకటయ్య, గ్రామ ఉప సర్పంచ్ ఆకారపు ఉపేంద్, గ్రామ వార్డు సభ్యులు మూల మహేష్, గ్రామ వార్డు సభ్యులు మ్నెలుగూరి రవి, గ్రామ వార్డు సభ్యులు గుండేటి వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# పొదెం వీరయ్యకు పెరుగుతున్న ప్రజాదరణ

- చేరికలతో జోష్ మీద ఉన్న నాయకత్వం
- 4వసారి గెలిచేందుకు వ్యూహం రచిస్తున్న ఎమ్మెల్యే
- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న ధీమా
- జలగం వెంగళరావుని మరొకసారి గుర్తు చేస్తానంటున్న ఎంఎల్ఏ







భద్రాచలం, నవంబర్ 10, (మనం న్యూస్): భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య కు రోజురోజుకూ ప్రజల్లో ప్రజాదరణ పెరుగుతోంది. గత ఐదు రోజులుగా అన్ని పార్టీల నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయి. చేరికలతో నాయకత్వం మంచి జోష్ మీద ఉంది. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కాంగ్రెస్కు బలమైన ఓటు బ్యాంకుతో పాటు, ఇటీవల పార్టీలో చేరుతున్న వారి సంఖ్య కూడా గణనీయంగా పెరగటం ఆ పార్టీ శ్రేణులను గెలుపు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. భద్రాచలం వ్యాప్తంగా పొదెం వీరయ్య మంచి పేరే ఉంది. భద్రాచలం పట్టణంలో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ ప్రలోబాలకు గురి చేసినా.. తనను నమ్మి గెలిపించిన ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీని వీడని పొదెం వీరయ్యకు కాంగ్రెస్ అధిష్టానం సముచిత స్థానం కల్పించింది. ఏ ఐ సి సి మెంబెర్, పి.సి.సి ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులుగా పదవులు కట్టబెట్టింది. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి హోదాలో కేసీర్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా వెరవేర్చక పోవడంతో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ బిఆర్ ఎస్ పార్టీని వీడీ కాంగ్రెస్లో చేరారు. భద్రాచలం నియోజకవర్గంలో బాలసానికి మంచి పట్టు ఉంది. గెలుపే ధ్యేయంగా బాలసాని ప్రత్యేక వ్యూహం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే తన అనుచరులు అందరు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరయ్యను ప్రజలు ఆశీర్వదిస్తే మంత్రి పదవి వస్తుందని, తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నీతి నిజాయతీకి పట్టం కట్టాలని ఆయన కోరుకున్నారు. వర్గాలను ప్రోత్సహించకుండా, పార్టీలకు అతీతంగా పనిచేస్తూ ప్రజలకు దగ్గర అయిన వీరయ్యకు అధిష్టానం దగ్గర మంచి పేరుంది.

### ఆరు గ్యారంటీలకు ఆకర్షతులు అవుతున్న ప్రజలు

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన ఆరు గ్యారంటీలతో ప్రజలు ఆకర్షితులవుతున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రు. 2500, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ప్రతి యేటా రు. 15000, వ్యవసాయ 2000, వరి పంటకు రు.500 లోవెన్, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రు. గి లక్షలు నగదు, 2003. గ ఇంటి స్థలం, యువ వికాసం: పథకం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు, చేయూత పథకం ద్వారా వృద్ధులు, వికలాం గులు, ఒంటరి మహిళలకు రు.4 వేలు సించన్, రు.10) లక్షలు రాజేవ్ ఆరోగ్యశ్రీ భీమా కల్పిస్తామని ప్రకటించడంతో ప్రజలలో ఆలోచన కలిగింది. ఆరు గ్యారెంటీలతోపాటు భద్రాచలం నియోజకవర్గం లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయం, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య వైద్యం ప్రతి గ్రామాలకు అందే విధంగా కృషి చేస్తానని ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ని మరొకసారి జిల్లా ప్రజలందరూ గుర్తు చేసుకునేలాగా అభివృద్ధి చేస్తానని పొదెం వీరయ్య ప్రజలకు హామీ ఇస్తున్నారు. భద్రాచలం కేంద్రంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని, ఆ సభకు రేవంత్ రెడ్డి, భట్టి లతో పాటు తుమ్మల, పొంగులేటిని ఆహ్వానించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాచలం నుండి వాజేడు వరకు రోడ్ షో నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్పై నమ్మకంతో రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీకి వివిధ రాజకీయ పార్టీల నుండి వలసలు పెరుగుతున్నాయి. ఇప్పటికే వెంకటాపురం. మండలంలో అనేకమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు బాలసాని సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. సిపిఐ నుండి సీనియర్ నాయకులు తమ్ముళ్ళ వెంకటేశ్వరావు, కుంజ శ్రీనివాస రావు భద్రాచలం మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, గుండు ప్రదీప్, చర్ల మండలానికి చెందిన పరుచూరి రవికుమార్, మాజీ వైస్ ఎంపిపి ఉండి మణి, వేణు తో పాటు దాదాపు 500 మందికి పైగా కాంగ్రెస్లోకి వలస వచ్చారు. త్వరలోనే మరి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.



# అభివృద్ధి చేసింది ఒకరు... చెప్పుకునేది ఒకరు

- కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు
- అభివృద్ధి చేసిన నన్ను ప్రజలు పిలిస్తే వచ్చానని వెల్లడి





భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 10, (మనం ప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది ఒకరైతే నేనే అభివృద్ధి చేశానని మరొకరు చెప్పుకుంటున్నారని కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే, దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం జలగం వెంగళరావు తనయుడు జలగం వెంకట్రావు మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం మీడియా పాయింట్లో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ప్రతి రూపాయి లెక్కతో సహా తన దగ్గర ఉన్నాయని, గడచిన పది సంవత్సరాల నుండి తన హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, తన అనంతరం జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపైనే కొత్తగూడెం ఎన్నికల ప్రచారం ఉండబోతుందని స్పష్టం చేశారు. గడచిన ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల ప్రచారంలో పలు వింతలు చోటు చేసుకోనున్నాయని జలగం వెంకట్రావు స్పష్టం చేశారు. ఇక్కడ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పరమావధిగా పనిచేసిన ఎమ్మెల్యే ఒకడైతే ఇంకొకడు నేనే అభివృద్ధి చేశాను అనడం అనేది ప్రధానమైన ప్రచార అంశంగా నిలవబోతోందని జలగం వెంకట్రావు స్పష్టం చేశారు.

### వనమాతో ఢీకొంటున్న జలగం

కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే, గత ఎన్నికలలో టిఆర్ఎస్ టికెట్ పై స్వల్ప తేడాతో ఓటమి చవిచూసిన జలగం వెంకటరావు, మహాకూటమి అభ్యర్థిగా, కాంగ్రెస్లో గెలిచి పార్టీ మారి ప్రస్తుతం బిఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న వనమా వెంకటేశ్వరరావుతో ఢీకొంటున్నారు. ఈ నేపథ్యంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులపై లెక్కలతో సహా తన ప్రచారంలో ప్రధాన అజెండాగా ఉంటుందనే అంశాన్ని జలగ వెంకట్రావు లేవనెత్తడం గమనార్హం. ఎవరైనా ప్రజాప్రతినిధి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన తర్వాత, తనకున్న నిర్ణీత సమయంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు వెచ్చించి ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తారు. ఈ నేపథ్యంలో తను ఎమ్మెల్యేగా ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తాను ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన నిధులపై లెక్కలతో సహా ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా ఉంటుందని అంశాన్ని జలగం వెంకట్రావు చెప్పడం నియోజకవర్గం ప్రజలలో చర్చనీశంగా ఉంది. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు అసలు పోటీ చేస్తారా? చేయరా? అనే అంశం గురువారం అర్ధరాత్రి వరకు గుంభనంగానే ఉంది. ఆయన ఒకవేళ పోటీ చేస్తే ఏ పార్టీ నుంచి చేస్తారు? ఏ పార్టీ నుంచి టికెట్ సంపాదిస్తారు ? అనే విషయాలన్నీ చాలా గోప్యంగా ఉన్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో జలగం వెంకట్రావు తప్పకుండా ఇండిపెండెంట్గా అయినా పోటీ చేస్తారని, ఆయన వర్గీయులు కాకుండా ఎక్కువ శాతం ప్రజలు నమ్మిన సందర్భంలో, గురువారం రాత్రి ఆయన కొత్తగూడెంలోని తన నివాసానికి చేరుకున్నారని సమాచారం అందుకున్న ఆయన అభిమానులు కార్యకర్తలు వేలాదిమందిగా ఆయన నివాసానికి చేరుకున్నారు. శుక్రవారం ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా, సాదాసీదాగా వచ్చి కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్ వేయడం గమనార్హం.

# అభివృద్ధిని సాదుకుంటారా.. సంపుకుంటారా

- కెవి బంజరలో పువ్వాడ అజయ్ కుమార్



రఘునాథపాలెం, నవంబర్ 10, (మనం న్యూస్): ఈ ఎన్నికల్లో మండల అభివృద్ధిని సాదుకుంటారా.. సంపుకుంటారా అని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ గ్రామస్తులనుద్దేశించి పేర్కొన్నారు. శుక్రవారం నామినేషన్ అనంతరం తొలి ప్రచారం ను రఘునాథపాలెం మండలం కెవి బంజర గ్రామంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. మీ ఆశీర్వాదంతో రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచానని, రెండు సార్లు ఎన్నికల ప్రచారం ఇక్కడి నుండే మొదలు పెట్టానని అన్నారు. ఇక్కడి నుండి ప్రచారం మొదలు పెడితే గెలుపు తథ్యం అని, ఇది ఆనవాయితీగా మారిపోయిందని అన్నారు. గెలిచిన రెండు సార్లు మీకోసమే పని చేసిన, కూలీ లాగా పని చేసి పెట్టిన, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మండలాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిపానని అన్నారు. ప్రతి గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా అన్ని సీసీ రోడ్లుగా మార్చానని గుర్తు చేశారు. రఘునాథపాలెం మండలంలో ఒక్క పని అన్నా చేశావా .. పైగా అంతా నేనే చేశానని కోతలు కొస్తున్నవ్.. ఇదెక్కడి న్యాయం .. ప్రజలు గమనించాలని తుమ్మలనుద్దేశించి అన్నారు .సత్తుపల్లిలో చెల్లని రూపాయి ఖమ్మం వచ్చింది.. ఖమ్మంలో చెల్లలేదని పాలేరు పోయింది.. పాలేరులో కూడా చెల్లకపోతే మళ్ళీ ఖమ్మం వచ్చింది.. ఈ సారి శాశ్వతంగా ఖమ్మం జిల్లా నుండి తరిమికొడతామన్నారు. 24గంటలు మీకు అందుబాటులో ఉన్నాం.. మీరు అడిగిన పనులన్నీ చేసిపెట్టిన.. ఇపుడు నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. ప్రతి గ్రామంలో రైతు బంధు, రైతు బీమా, పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత మన బిఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి మీ గ్రామాలను మీరే పరిపాలించే విధంగా అవకాశం కల్పించామన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్కు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పువ్వాడ నామినేషన్ దాఖలు

ఖమ్మం, నవంబర్ 10, (మనం బ్యూరో): ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభికి నామినేషన్ పత్రాలను అందచేశారు. ఆయన వెంట ఎంపీ నామ నాగేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య తదితరులు ఉన్నారు.

### పలు దేవాలయాల్లో పూజలు

నామినేషన్ కార్యక్రమానికి వెళ్తూ వివిధ దేవాలయాల్లో నామినేషన్ పత్రాలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు పూజ చేయించారు. వీడివోస్ కాలనిలోని శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం, ఎన్ఎస్పి క్యాంపులోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవాలయం, ఎన్ఎస్టి రోడ్ లోని స్తంబాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, త్రీ టౌన్ లోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం, తుమ్మలగడ్డ లోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.





## వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

- బీసీ కుల సంఘాల డిమాండ్



మల్హార్, నవంబర్ 10, మనం న్యూస్ : మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాల్ పల్లి జాతీయబీసీ సంఘం జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ బీసీ సీఎం ప్రకటించినందుకు ప్రధాన మంత్రికి కతజ్ఞతలు తెలుపుతూ మంథని నియోజకవర్గంలో జనరల్ సీట్లో మున్నూరు కాపు బీసీ బిడ్డ పుట్ట మధుకర్ కి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

### మా వాటా మాకు కావాలి

తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీ జనాభాకు రాజకీయపరంగా చట్టసభలో బీసీ రిజర్వేషన్లు బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఉద్యోగ పరంగా విద్యాపరంగా చాలా వెనుక పడ్డ తెలంగాణ బీసీ ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు మేల్కోండి ఓటు మనమే సీటు మనదే రాజ్యాధికారం మనదే రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డలను గెలిపించుకోవాలనీ విజయగిరి సమ్మయ్య అన్నారు.

### మంథని నియోజవర్గంలో బీసీ ప్రజలు

ఆలోచన చేయండిఇప్పటివరకు మంథని నియో వర్గంలో 65 సంవత్సరాలు అగ్ర నాయకులు పరిపాలించారు ఒక్కసారే బిసి బిడ్డ గెలిచాడు మన ప్రాంతం అభివద్ధి జరగాలంటే మంథని బీసీ ప్రజలు ఆలోచన చేయాలి అని అన్నారు. మున్నూరు కాపు బీసీ పుట్ట మధుకర్ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు మన ఓటు మన సీటు మనకు రాజ్యాధికారం రావాలంటే అమూల్యమైన ఓటేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం నాయకులు అను పెద్ది రాంబాబు, దెంచినాలతి రుపతి, చల్ల తిరుపతి కుమారస్వామి, కోట సురేష్ గౌడ్. కొడారి బాపు సమ్మయ్య, డబ్బేంకి మొండయ్య, ఓజాల చంద్ర చారి, ఓజాల బ్రహ్మాచారి, తంగళ్ళపల్లి ప్ ప్రకాచారి రమణ చారి, సంపత్, రాజమౌళి, రాజు, శ్రీనివాస్ చారి, కేశవ్, మధు తదితరులు పాల్గొన్నారు

## వస్త్ర పూల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఉషా దయాకర్ రావు



పాలకుర్తి, నవంబర్ 10, మనం న్యూస్ : మండల లోని అయ్యగారుపల్లి గ్రామంలో అనుమల నాగరాణి - మహేందర్ వారి కుమార్తెల హర్షిని, అక్షర ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, గ్రామీణ శాఖ మంత్రి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు శుక్రవారం పాల్గొని ఆశీర్వదించారు. వారితో పాలకుర్తి మండల ఎంపీపీ నల్లా నాగి రెడ్డి, గ్రామ ఇంచార్జ్ జంపాల అంజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నల్ల రమేష్, పొన్నాల సోమేశ్వర్, గ్రామ సర్పంచ్ ముస్కు రజిత కరుణాకర్, మందపురి శ్రీను, అనుముల సోమన్న సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీమిండియా ఇంత బలంగా ఎప్పుడూ లేదు.. ఎవరినైనా ఓడిస్తుంది!



ప్రస్తుతం వరల్ కప్లో ఓటమే ఎరుగని జట్టు కేవలం భారత్ మాత్రమే. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచుల్లో భారత్ జయభేరి మోగించింది. ఇక చివరి లీగ్ మ్యాచులో పసికూన నెదర్లాండ్స్ను ఢీ కొట్టేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలో భారత్ జోరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా టీమిండియా వెటరన్ బ్యాటర్ దినేష్ కార్తీక్ కూడా టీమిండియాను మెచ్చుకున్నాడు. 'నేను కొంచెం రిస్క్ తీసుకొని చెప్తున్నా.. కానీ ప్రస్తుతం ఆడుతున్న భారత జట్టు ఇప్పటి వరకు టీమిండియా చరిత్రలోనే అత్యంత బలమైనది. ముఖ్యంగా వన్డేల్లో ఇంత కన్నా బలమైన భారత వన్డే టీంను నేను చూడలేదు' అని దినేష్ కార్తీక్ అన్నాడు. ముఖ్యంగా వరల్ కప్లలో ఇంతలా డామినేట్ చేసిన మరో టీమిండియాను తాను చూడలేదని డీకే తెలిపాడు. 'గతంలో ఆడిన భారత జట్లను ఈ టీంతో ఢీకొట్టి చూడండి. అంతకుముందు అద్భుతంగా ఆడిన టీమ్స్ కూడా ఈ జట్టు ముందు ఏమాత్రం నిలవలేవు. పెర్ఫామెన్స్, టీం చూపుతున్న ప్రెషర్ చూసినా సరే.. ఇంత కన్నా బెటర్ వన్డే టీంను మనం ఎక్కడా చూడం. కనిపించదంతే' అని డీకే అన్నాడు. నెదర్లాండ్స్తో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగే మ్యాచులో ఆడిన తర్వాత సెమీస్లో కూడా ఇదే జోరు కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. ఈ క్రమంలో సెమీస్ గురించి మాట్లాడిన డీకే.. 'ఆ మ్యాచ్ ముంబైలో.. ఆ మ్యాచ్లో మొదటి పెద్ద డెసిషన్ ఏంటంటే.. టాస్ గెలిస్తే ముందు బ్యాటింగ్ చేయాలా? లేక బౌలింగ్ చేయాలా? అనే. ఎందుకంటే ఇక్కడ మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అయినా సరే ముందు ఆ తొలి స్పెల్ను మాత్రం ఎలాగోలా ఎదుర్కోవాల్సి వస్తుంది' అని డీకే వివరించాడు. 'రెండో ఇన్నింగ్సులో కూడా తొలి పది ఓవర్లు బంతి స్వింగ్ అవుతుంది. ఇక ఫైనల్స్ వరకు ఈ స్థాయి ఎలా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. ఇదే పదకొండు మందితో బరిలో దిగే అవకాశం ఉంది. ప్రతి ప్లేయర్ కూడా తమ పాత్ర ఏంటో క్లియర్గా తెలుసుకొని, దాన్ని నిర్వర్తిస్తున్నారు' అని దినేష్ కార్తీక్ చెప్పుకొచ్చాడు.

## న్యూజిలాండ్‌తో సెమీస్..
# ఆ ఒక్క సమస్య తీరితే టీమిండియాకు తిరుగుండదు!

వన్డే ప్రపంచకప్లో టీమిండియా వరుస విజయాలతో సెమీస్ చేరింది. అద్భుత ప్రదర్శనతో ఆడిన ఎనిమిది మ్యాచ్లోనూ విజయం సాధించి ఓటమెరుగని జట్టుగా అందరికన్నా ముందు సెమీస్ బెర్తు దక్కించుకుంది. ఆదివారం జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్లో నెదర్లాండ్స్తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ప్రస్తుత ఫామ్ నేపథ్యంలో నెదర్లాండ్స్ను ఓడించడం టీమిండియాకు పెద్ద కష్టమేం కాదు. పైగా ఈ మ్యాచ్లో ఓడినా భారత జట్టుకు వచ్చే నష్టం ఏం లేదు. కానీ నవంబర్ 15న ముంబై వేదికగా జరిగే తొలి సెమీఫైనల్లో పటిష్ట న్యూజిలాండ్ను ఓడించడం టీమిండియాకు సవాల్తో కూడుకున్న పనే. లీగ్ దశలో ఆ జట్టును చిత్తు చేసినా.. సెమీఫైనల్ పోరును ఏమాత్రం లైట్ తీస్కోలేం. 2019 ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలోనే ఓడిన టీమిండియా.. 2021 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోనూ ఆ జట్టు చేతిలోనే ఖంగుతిన్నది. అంతేకాకుండా మెగా టోర్నీల్లో న్యూజిలాండ్పై టీమిండియాకు మెరుగైన రికార్డు లేదు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్తో సెమీస్ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సారి ఎలాగైనా న్యూజిలాండ్ను ఓడించి గత సెమీస్ ఓటమికి బదులు తీర్చుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు. అయితే ఈ మ్యాచ్కు ముందు టీమిండియా ఓ విషయం కలవరపెడుతోంది. నెదర్లాండ్స్తో జరిగే చివరి లీగ్ మ్యాచ్లో ఈ సమస్యకు చెక్ పెట్టాలని ఫ్యాన్స్ సూచిస్తున్నారు. టీమిండియా బ్యాటింగ్లో రోహిత్ శర్మ అదిరిపోయే ఆరంభాలు అందిస్తుంటే.. మిడిలార్డర్లో విరాట్ కోహ్లీ అసాధారణ ఇన్నింగ్సులు ఆడుతున్నారు. ఈ ఇద్దరికీ అండగా శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ రాణిస్తున్నారు. అయితే



జట్టుకు మంచి ముగింపు అందించే ఫినిషర్ మాత్రం కరువయ్యాడు. హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉంటే ఆ బాధ్యతను అతను నిర్వర్తించేవాడు. కానీ గాయంతో అతను జట్టుకు దూరం కాగా.. అతని స్థానంలో జట్టులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ ఆ పాత్రను సమర్థవంతంగా పోషించడం లేదు. ఇంగ్లండ్తో మ్యాచ్లో 49 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన సూర్య.. సౌతాఫ్రికాతో మ్యాచ్లో 22 పరుగులే చేసాడు. అంతకుముందు న్యూజిలాండ్తో 2 పరుగులే చేశాడు. శ్రీలంకతో పోరులోనూ 9 పరుగులే చేశాడు. ఈ క్రమంలోనే నెదర్లాండ్స్తో మ్యాచ్లోనైనా సూర్య ఫినిషర్గా సత్తా చాటాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కివీస్తో పోరుకు ముందు సూర్య కూడా చెలరేగితో టీమిండియాకు తిరుగుండదని అభిప్రాయపడుతున్నారు.

# అఫ్గాన్ స్వల్ప లక్ష్యం.. సెమీస్ రేసు నుంచి ఔట్..!



వన్డే ప్రపంచకప్ 2023 సెమీస్ రేసు నుంచి అఫ్గానిస్థాన్ తప్పుకుంది. సౌతాఫ్రికాతో జరుగుతున్న తమ చివరి లీగ్ మ్యాచ్లో అఫ్గానిస్థాన్ 245 పరుగుల స్వల్ప లక్ష్యాన్నే నమోదు చేసింది. దాంతో ఆ జట్టు రన్ రేట్ మెరుగయ్యే అవకాశం లేకుండా పోయింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్కు దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 244 పరుగులకు కుప్పకూలింది. అజ్మతుల్లా ఓమర్జాయ్(107 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 97 నాటౌట్) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో గెరాల్ కోయిట్జీ(4/44) నాలుగు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, కేశవ్ మహారాజ్ రెండేసి వికెట్లు తీసారు. ఆండిలే పెహ్లుక్వాయో ఓ వికెట్ పడగొట్టాడు. ఇప్పటికే సెమీస్ చేరిన సౌతాఫ్రికా ఈ లక్ష్యాన్ని అయినా చేధిస్తుందో లేదో చూడాలి. ఆ జట్టు ఓడిన రెండు మ్యాచ్లోనూ చేజింగ్ చేయలేకనే ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే అఫ్గాన్ విధించిన స్వల్ప లక్ష్యాన్ని సౌతాఫ్రికా చేధిస్తుందా? లేక ఓటమి పాలవుతుందా? అని ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన అఫ్గాన్కు శుభారంభం దక్కలేదు. రెహ్మానుల్లా గుర్బాజ్(25)ను కేశవ్ మహరాజ్ ఔట్ చేయగా.. ఇబ్రహీమ్ జద్రాన్(15)ను కోయిట్జీ పెవిలియన్ చేర్చాడు. నిదానంగా ఆడిన రెహ్మత్ షా(26)ను ఎంగిడి ఔట్ చేయగా.. హష్మతుల్లా షాహిదిని కేశవ్ మహరాజ్ పెవిలియన్ చేర్చాడు. దాంతో అఫ్గాన్ 94 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన ఓమర్జాయ్ ఒంటరి పోరాటం చేశాడు. మరోవైపు ఇక్రమ్ అలిఖిల్(12), మహమ్మద్ నబీ(2), రషీద్ ఖాన్(14) విఫలమైనా.. నూర్ అహ్మద్(26) సాయంతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 8వ వికెట్కు 44 పరుగులు జోడించిన అనంతరం నూర్ అహ్మద్ను కోయిట్జీ ఔట్ చేయగా.. ముజీబ్ రెహ్మాన్, నవీన్ ఉల్ హక్ నిరాశపరిచారు. దాంతో ఓమర్జాయ్ 97 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఓమార్జాయ్ ఒంటరి పోరాటంతో అఫ్గానిస్థాన్ పోరాడే లక్ష్యాన్ని అందుకుంది.

## మేం బ్రదర్స్ లెక్క... కోహ్లీ 49 సెంచరీలపై డివిలియర్స్ రియాక్షన్..!





ఈ ఏడాది టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్లో ఉన్నాడు. ప్రస్తుతం జరుగుతున్న వరల్ కప్లో కూడా చెలరేగుతున్నాడు. తాజాగా సౌతాఫ్రికాపై అద్భుతమైన సెంచరీ బాదిన కోహ్లీ.. వన్డేల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్గా సచిన్ రికార్డును సమం చేశాడు. అంతేకాదు, అత్యంత వేగంగా ఈ రికార్డు సాధించిన ప్లేయర్గా కూడా నిలిచాడు. సచిన్ ఈ రికార్డు సాధించడానికి ఏకంగా 451 ఇన్నింగ్సులు ఆడాడు. కానీ కోహ్లీ మాత్రం కేవలం 49 వన్డేల్లోనే ఈ రికార్డు సమం చేసి చెలరేగాడు. దీనిపై సౌతాఫ్రికా లెజెండ్, విరాట్ కోహ్లీ బెస్ట్ ఫ్రెండ్ ఏబీ డివిలియర్స్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఏ జనరేషన్ ప్రకారం చూసుకున్నా విరాట్ కోహ్లీ చాలా వేగంగా ఈ రికార్డు సాధించాడని మెచ్చుకున్నాడు. కోహ్లీ ఈ విషయంలో చాలా అద్భుతమైన ఫీట్ సాధించాడని అన్నాడు. కోహ్లీ సరిగ్గా తన జన్మదినం రోజునే ఈ ఫీట్ సాధించడం గమనార్హం. సౌతాఫ్రికాపై 121 బంతుల్లో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు కోహ్లీ. అనంతరం సౌతాఫ్రికాను 83 పరుగులకే ఆలౌట్ చేసిన టీమిండియా ఏకంగా 243 పరుగుల భారీ విజయం సాధించింది. దీనిపై మాట్లాడిన డివిలియర్స్.. 'ఇలా 49 సెంచరీలు చేయడానికి కోహ్లీకి 277 ఇన్నింగ్సులు మాత్రమే పట్టింది. ఇది కొత్త జనరేషన్ అయినా కూడా ఇది చాలా వేగంగా అందుకున్న ఫీట్ అనే చెప్పాలి' అన్నాడు. అలాగే కోహ్లీతో తనకున్న వ్యక్తిగత బాండింగ్ గురించి కూడా డివిలియర్స్ చెప్పాడు. 'మేం ఇద్దరం చాలా క్లోజ్. ఒక విధంగా మేం అన్నదమ్ములలా. విరాట్ ఇలా రాణిస్తున్నందుకు నేను చాలా హ్యాపీ. ఇది కొత్త జనరేషన్ నిజమే. అయినా సరే మనం కేవలం నెంబర్లను కంపేర్ చేయడం కరెక్ట్ కాదు. ముఖ్యంగా సచిన్ ఈ ఫీట్ సాధించడానికి 451 ఇన్నింగ్సులు పట్టింది. అదే కోహ్లీకి 277 ఇన్నింగ్సులు మాత్రమే పట్టింది' అన్నాడు. 'సచిన్తో పోలిస్తే కోహ్లీ చాలా స్పీడ్గా ఈ ఫీట్ సాధించాడు. అయితే ఈ ఆట కూడా ప్రస్తుతం చాలా మారిపోయింది. సచిన్ టైంతో పోలిస్తే ఇప్పుడు ఆటలో చాలా మార్పులు వచ్చాయి. ప్రస్తుతం మంచి పిచ్ పై 250 పరుగులు చేశామంటే నవ్వుతారు. ఇప్పుడు అందరూ 400 స్కోరు కోసం చూస్తున్నారు' అని డివిలియర్స్ పేర్కొన్నాడు.

మనం సినిమా
manamcinema



నెటిజన్లు, మూవీ లవర్స్ ఎక్కువగా జపం చేసే పేరేదైనా ఉందా..? అంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా చెప్పే పేరు మృణాళ్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగుతో పాటు ఇతర భాషల్లో కోట్లాది మంది అభిమానుల్లో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు కొత్త కొత్తగా దర్శనమిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంది. ఇషాన్ ఖట్టర్, మృణాళ్ ఠాకూర్ నటించిన వార్ ఫిల్మ్ పిప్పా. నిన్న ఓటీటీలో రిలీజైంది. ఈ మూవీ స్పెషల్ స్క్రీనింగ్‌లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది మృణాళ్ ఠాకూర్. ఈ సందర్భంగా మృణాళ్ ఠాకూర్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. నటీమణులను

### హీరోయిన్లను వస్తువును చూసినట్టు చూస్తారు

(హీరోయిన్లను) కొంతమంది సాధారణ జనాలలాగా భావించరు. వారిని ఓ వస్తువును చూసినట్టుగా చూస్తారు. కొందరు ప్రత్యేకించి వారి శరీరభాగాలపై మాత్రమే ఫోకస్ పెట్టి జూమ్ చేసిన మరి.. కామెంట్లు పెడుతూ సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మృణాళ్ ఠాకూర్ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఆంక్ మిచోలీలో నటించింది. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం నవంబర్ 3న గ్రాండ్‌గా విడుదలైంది. మృణాళ్ ఠాకూర్ హిందీలో మరో రెండు సినిమాలు చేస్తోంది. ఈ భామ తెలుగులో నానితో కలిసి హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ నటిస్తోన్న ఫ్యామిలీ స్టార్‌లో నటిస్తోంది.

# హిందీలో నేనే డబ్బింగ్ చెప్పుకున్నా..

### భగవంత్ కేసరిపై బాలకృష్ణ తాజా అప్‌డేట్



నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం భగవంత్ కేసరి. అనిల్ రావిపూడి డైరెక్షన్లో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన భగవంత్ కేసరి అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించాడు బాలకృష్ణ. మేకర్స్ హైదరాబాద్‌లో గ్రాండ్ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించాడు. భగవంత్ కేసరి త్వరలోనే హిందీలో కూడా సందడి చేయనుందని చెప్పాడు. నాన్న, నేను కొత్త విషయాలపై ప్రయోగాలు చేయడమంటే ఇష్టపడతాం. హిందీలో నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పుకున్నా. తొలిసారి హిందీలో డబ్బింగ్ చెప్పుకున్నా. హిందీ భాషలో నా కమాండింగ్ లెవల్ ఎలా ఉంటుందో మీరు త్వరలోనే చూస్తారని చెప్పుకొచ్చాడు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ఫీమేల్ లీడ్ రోల్లో నటించగా.. శ్రీలీల కీలక పాత్ర పోషించింది. బాలీవుడ్ యాక్టర్ అర్జున్ రాంపాల్ తొలిసారి టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు. ఈ మూవీని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించగా.. ఎస్ థమన్ సంగీతం అందించాడు. భగవంత్ కేసరి నుంచి విడుదల చేసిన గణేశ్ ఆంథెమ్, ఉయ్యాలో ఉయ్యాలా నెట్టింట మంచి వ్యూస్ రాబడుతూ.. అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాయి.

# ఎస్జే సూర్య మల్టీస్టారర్ చేశాడంటే హిట్టు పడ్డట్టే..

### బ్లాక్‌బస్టర్‌గా జిగర్ తండ డబుల్ ఎక్స్ !



కోలీవుడ్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తూ.. దర్శకత్వం వహించిన గ్యాంగ్స్టర్ డ్రామా ప్రాజెక్ట్ జిగర్ తండ డబుల్ ఎక్స్. ఎస్జే సూర్య, రాఘవా లారెన్స్ లీడ్ రోల్స్లో నటించారు. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూ సక్సెస్ ఫుల్ టాక్ తెచ్చుకుంటోందని ఇప్పటివరకు వచ్చిన రివ్యూస్ చెబుతున్నాయి. విలక్షణ నటనతో వినోదాన్ని పంచడం ఎస్జే సూర్య స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ మల్టీస్టారర్ చేశాడంటే.. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టు పడటం ఖాయమని మరోసారి రుజువైంది. ఎస్జే సూర్య నటించిన మల్టీస్టారర్ మానాడు, డాన్, మార్క్ ఆంటోనీ మంచి హిట్స్గా నిలిచాయి. ఇప్పుడిదే రూట్లో జిగర్ తండ డబుల్ ఎక్స్ కూడా పయనిస్తోంది. జిగర్ తండ డబుల్ ఎక్స్ ఇతర సినిమాల మాదిరిగా కాకుండా తన ఎమోషనల్ సైడ్ని బాగా ఆవిష్కరించిందని అంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు.

ఇటీవల కాలంలో రాఘవా లారెన్స్ ఇచ్చిన బెస్ట్ పర్ఫార్మెన్స్ అని అంటున్నారు. జిగర్ తండ డబుల్ ఎక్స్ కలెక్షన్లు మరి ఎలా ఉన్నాయనేదానిపై అధికారిక అప్డేట్ రావాల్సి ఉంది. ఈ మూవీ నుంచి 10000పిఏఎక్స్ మ్యూజిక్ వీడియోను లాంచ్ చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. జిగర్ తండ డబుల్ ఎక్స్ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పాపులర్ ప్రొడక్షన్స్ హౌజ్ సురేశ్ ప్రొడక్షన్స్, ఏసియన్ సినిమాస్ విడుదల చేశాయి. జిగర్ తండ డబుల్ ఎక్స్ టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచడంలో సక్సెస్ అయ్యాయనే చెప్పాలి. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణ్ సంగీతం అందించాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.